www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, 20.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 188

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## తమ్మినేని మద్దతు కోరిన భట్టి

- అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఎం కు సీటు ఇవ్వని కాంగ్రెస్
- ఇప్పుడు సీపీఎం మద్దతు ఇస్తుందా?
- ఖమ్మం, నల్లగొండలో సీపీఎం స్ట్రాంగ్
- అందుకే భట్టి రాయబారం

వివరాలు 2లో





# కేసీఆర్.. దమ్ముంటే మా ఎమ్మెల్యేలను టచ్ చెయ్

- ఇక్కడ కాపాలా ఉన్నది రేవంత్ రెడ్డి
- ముట్టుకుంటే మాడి మసైపోతవ్
- పాలమూరును బీఆర్ఎస్ ఎడారిగా మార్చింది
- మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోట
- మోడీ తెలంగాణను అవమానించారు
- ఏపీలో పార్టీ నాశనం అవుతుందని తెలిసినా సోనియా తెలంగాణ ఇచ్చారు
- మహబూబాబాద్, మహబూబ్ నగర్ జనజాతర సభల్లో సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

షెడ్డు నుంచి కారు ఇక బయటకు రాదు.. అది పాడైపోయిందని బీఆర్ఎస్ ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. '20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్‌రెడ్డి. మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే.. మాడి మసైపోతావు. పాలమూరులో అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులోని ద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలి?'' అని రేవంత్ ప్రశ్నించారు. ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ..

మిగతా 2లో

## తొలివిడతలో 67.32% పోలింగ్



- 21 రాష్ట్రాలు, 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్
- పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్, బీజేపీ వర్గాల మధ్య హింస
- ఓటేసేందుకు ముందుకొచ్చిన యువత, రాజకీయ ప్రముఖులు
- 6 జిల్లాల్లో సున్నా శాతం పోలింగ్
- పలు చోట్ల మొరాయించిన ఈవీఎంలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికల సమరంలో తొలి విడత పోలింగ్ శుక్రవారం ముగిసింది. పలుచోట్ల స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. ఇప్పటివరకు సగటున 67.32% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. పూర్తి గణాంకాలు శనివారానికి వస్తాయని, పోలింగ్ శాతాలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కూడా పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో ఉన్నవారికి అవకాశం కల్పించారు. తొలి విడతలో 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే.

**రాష్ట్రాల వారీగా పోలింగ్ శాతాలు ఇలా..**

రాత్రి 10.30గంటల వరకు ఉన్న సమాచారం మేరకు అండమాన్ నికోబార్‌దీవులు 63.99%, అరుణాచల్‌ప్రదేశ్ 67.70, అస్సాం 72.27, బిహార్ 48.50, ఛత్తీస్‌గఢ్

మిగతా 2లో



## అప్రూవర్‌గా శరత్ చంద్రారెడ్డి

**గతంలో ఈడీ ,ఇప్పుడు సీబీఐ కేసులోనూ వాంగ్మూలాన్ని నమోదు చేసిన కావేరి భవేజా**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఢిల్లీ మద్యం కుంభకోణంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడుగా ఉన్న శరత్ చంద్రారెడ్డి సీబీఐ నమోదు చేసిన కేసులో అప్రూవర్‌గా మారారు. ఈ మేరకు రౌస్‌అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో సెక్షన్ 164 కింద శరత్ చంద్ర రెడ్డి వాగ్మూలం ఇచ్చారు. శరత్ చంద్రారెడ్డి వాంగ్మూలాన్ని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా నమోదు చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి గతంలో ఈడీ కేసులో శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారగా ఇప్పుడు సీబీఐ కేసులోనూ అప్రూవర్‌గా వాంగ్మూలమిచ్చారు.ఆ కేసులోనే ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. శరత్ చంద్రా రెడ్డిని కవిత బెదిరించినట్లు సీబీఐ తెలిపింది. ఢిల్లీ మద్యం విధానంలో శరత్ చంద్రారెడ్డి దక్కించుకున్న ఐదుజోన్లకు ఒక్కో జోన్కి రూ. 5 కోట్ల చొప్పున 25 కోట్లు కవిత డిమాండ్ చేసినట్లు సీబీఐ తెలిపింది. రూ. 25 కోట్లు ఇచ్చేందుకు శరత్ చంద్రా రెడ్డి నిరాకరించడంతో కవిత బెదిరించినట్లు పేర్కొంది. ఈడీ, సీబీఐ కేసుల్లో అరెస్టైన కవిత ప్రస్తుతం తీహాడ్ జైలులో ఉన్నారు.




## టెర్రరిస్టులను సరఫరా చేసే దేశం.. పిండి కోసం పాట్లు పడుతోంది

- భారత్ విదేశాలకు రక్షణ పరికరాలు సమకూరుస్తోంది
- పేదలకు బీజేపీ సర్కారు ఎంతో చేస్తోంది
- అందుకే మరో ఐదేండ్లు రేషన్ బియ్యం పంపిణీ పొడిగించాం
- మధ్యప్రదేశ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రస్తుతం కొనసాగుతోన్న లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచ శక్తిగా మారుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే బలమైన, స్థిర ప్రభుత్వం అవసరమని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్‌లోని దమోహ్‌లో ఏర్పాటుచేసిన

మిగతా 2లో

## బీజేపీ సర్కార్ కక్ష గట్టింది

- కవిత అరెస్టుపై కేసీఆర్ స్పందన
- సంతోష్ పై కేసులు పెట్టడం వల్లే కవిత అరెస్ట్
- సంతోష్ ను శిక్షించకుండా వదిలేసినందుకే ఇప్పుడు ఇలా
- తనదే తప్ప అంటూ కేసీఆర్ కామెంట్స్

మిగతా 2లో

## ప్రజల కోసం ఎన్నిసార్లయినా జైలుకి వెళ్తా..

- తమని విమర్శించే అర్హత కోమటిరెడ్డి బ్రదర్స్ కు లేదు
- లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండంకెల సీట్లు వస్తాయి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కోమటి రెడ్డి బ్రదర్స్ మధ్య ఆధిపత్య పోరుతోనే బీఆర్ఎస్, కేసీఆర్పై విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సుల కోసం అన్నదమ్ములిద్దరూ ఆరాటపడుతున్నారని అన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ తాను నిఖార్సయిన ఉద్యమకారుడినని, ప్రజల కోసం ఎన్నిసార్లయిన జైలుకు వెళ్తానని తెలిపారు. తనను విమర్శించే అర్హత కోమటిరెడ్డి బ్రదర్స్‌కులేదని చెప్పారు. జిల్లాకు పట్టిన శని కోమటి రెడ్డి బ్రదర్స్ అని కాంగ్రెస్ హయాంలో ఇద్దరు కలిసి నల్లగొండ జిల్లా అన్నదాతలను మోసం చేశారన్నారు. సాగర్ నీళ్లను ఆంధ్రకు అమ్మి అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్ద ముడుపులు తీసుకున్నారని

మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రధానులు పేదరికాన్ని పెంచి పోషించారు

వివరాలు 2లో

# కేసీఆర్.. దమ్ముంటే మా ఎమ్మెల్యేలను టచ్ చెయ్



మొదటిపేజీ తరువాయి

ఉత్తరాదికి తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. "మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలి?. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారు" అని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు.

# తొలివిడతలో 67.32% పోలింగ్

మొదటిపేజీ తరువాయి

65.29, జమ్మూకశ్మీర్ 65.20, లక్షద్వీప్ 59.02, మధ్యప్రదేశ్ 66.69, మహారాష్ట్ర 57.82, మణిపుర్ 69.18, మేఘాలయ 74.48, మిజోరం 56.60, నాగాలాండ్ 56.91, పుదుచ్చేరి 74.37, రాజస్థాన్ 57.26, సిక్కిం 76.28, తమిళనాడు 67.61, త్రిపుర 80.61, ఉత్తరప్రదేశ్ 59.49, ఉత్తరాఖండ్ 54.58, పశ్చిమబెంగాల్ 77.57 చొప్పున పోలింగ్ శాతాలు నమోదయ్యాయి. మరోవైపు, లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో 70.11శాతం, సిక్కింలో 76.03శాతం చొప్పున పోలింగ్ నమోదైనట్లు పేర్కొంది.

### ఓటేసిన 102 ఏళ్ల బామ్మ

తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో 102 ఏళ్ల వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళగా గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి ఆమ్గే మహారాష్ట్ర నాగపుర్‌లో ఓటు వేశారు. కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన జ్యోతి, అందరితోపాటు క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. అనంతరం ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యతని చెప్పారు.

### ఓటేసిన ప్రముఖులు

మరోవైపు, తొలివిడత పోలింగ్‌లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి తన సతీమణితో కలిసి వెళ్లి చెన్నైలో ఓటు వేశారు. సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. మాజీ సీఎం, అన్నాడీఎంకే నేత పళనిస్వామి సేలంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం శివగంగలో ఓటు వేశారు. తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ దక్షిణ చెన్నై అభ్యర్థి తమిళిసై సౌందరరాజన్. చెన్నైలోని సాలిగ్రామం కేంద్రంలో ఓటు వేశారు. వీరితోపాటు పలువురు ప్రముఖులు కూడా ఓటేశారు.పశ్చిమ బెంగాల్‌లోని కోచ్‌బిహార్‌లో తృణమూల్, బీజేపీ వర్గాల మధ్య హింస చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. మరోవైపు, ఛత్తీస్‌గఢ్‌లో గ్రనేడ్ దాడి జరగడంతో ఓ సీఆర్‌పీఎఫ్ జవాన్ ప్రాణాలు కోల్పోయారు. అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, అండమాన్ నికోబార్ దీవులు వంటి పలుచోట్ల ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పలుచోట్ల దాదాపు గంట ఆలస్యంగా పోలింగ్ మొదలైంది. తొలి విడత ఎన్నికల్లో ఓటేసేందుకు కొత్తగా ఓటు హక్కు పొందిన యువతతో పాటు కొత్తగా పెళ్లయిన జంటలు సంప్రదాయ వస్త్రధారణతో పోలింగ్ కేంద్రానికి ఉత్సాహంగా వచ్చి ఓటేశారు. అలాగే, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఓటేసేందుకు వచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు సైతం పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలివిడత ఎన్నికలకు 1.87 లక్షల పోలింగ్ కేంద్రాల్లో దాదాపు 18 లక్షల మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.



### మా చేతుల్లో లేదు : సీఎం

తాజా పరిణామంపై నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో స్పందించారు. ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని.. ఫ్రంటియర్ నాగాలాండ్ టెరిటరీ (FNT) స్వయంప్రతిపత్తి కల్పించాలని ఇప్పటికే సిఫార్సు చేశామన్నారు. అయితే, 20 మంది ఎమ్మెల్యేలూ ఓటు వేయకపోవడంతో వారిపై చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాము ఘర్షణ కోరుకోవడం లేదని సీఎం రియో స్పష్టంచేశారు. ఎన్నికల వేళ బంద్‌కు పిలుపునివ్వడాన్ని నాగాలాండ్ ఎన్నికల అధికారులు తప్పుపట్టారు. ఈఎన్‌పీవోకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి వయసన్ ఆర్ పేర్కొన్నారు. దీనిపై ఈఎన్‌పీవో అధ్యక్షుడు సపికియు సంగ్తం స్పందిస్తూ.. నోటీసుల్లో ఈసీ పేర్కొన్న సెక్షన్ ఈసందర్భంలో వర్తించదన్నారు.





### 6 జిల్లాల్లో సున్నా శాతం పోలింగ్

నాగాలాండ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మాత్రం 6 జిల్లాల్లో 'సున్నా శాతం' పోలింగ్ నమోదు కావడం గమనార్హం. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు లక్షల మంది ఓటర్లు ఈ ప్రక్రియకు దూరంగా ఉన్నారు. దీంతో ఎన్నికల సిబ్బంది తొమ్మిది గంటలపాటు నిరీక్షించి వెళ్లిపోయారు. నాగాలాండ్‌లో ఆరు జిల్లాల పరిధిలో నాగా తెగకు చెందిన వారున్నారు. రాష్ట్రంలో మొత్తం 13.25 లక్షల ఓటర్లు ఉండగా.. ఈ ఆరు జిల్లాల్లో 4,00,632 మంది ఉన్నారు. 20 శాసనసభ స్థానాల పరిధిలో మొత్తంగా 738 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం కేటాయించినప్పటికీ.. ఒక్కరు కూడా ఓటు వేయడానికి ముందుకురాలేదు. 20 మంది ఎమ్మెల్యేలూ ఓటు హక్కును వినియోగించుకోలేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రత్యేక రాష్ట్రం డిమాండు చేస్తూ నాగా తెగ ప్రజలు 2010 నుంచి పోరాటం చేస్తున్నారు. ఏడు గిరిజన తెగలు కలిసి ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ENPO)గా ఏర్పడి తమ గళాన్ని వినిపిస్తున్నాయి. ఎన్నోఏళ్లుగా తమ ప్రాంతం నిర్లక్ష్యానికి గురయ్యిందని చెబుతోన్న ఈఎన్‌పీవో.. ఏప్రిల్ 18 సాయంత్రం నుంచే నిరవధిక బంద్ పాటించాలని ఇటీవల ప్రకటించింది. దీంతో పోలింగ్ రోజున లక్షల మంది ఓటర్లు ఇళ్లకే పరిమితమయ్యారు. అధికారులు, అత్యవసర సేవలు మినహా రోడ్లపై ఏ ఒక్క వ్యక్తి, వాహనం కనిపించలేదు. అయినప్పటికీ అక్కడ శాంతియుత వాతావరణమే నెలకొందని అధికారులు వెల్లడించారు.

# తమ్మినేని మద్దతు కోరిన భట్టి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నెగిటివ్ రిపోర్టులు వస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీ హవా నడుస్తోంది. దీంతో ఉక్కిరిబిక్కిరవుతున్న కాంగ్రెస్ .. ఎలాగైనా గెలవాలని చూస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్యం కూడా పెరిగింది. ఒకరిని ఓడించాలని .. మరొకరు సొంత పార్టీ నేతలు కుట్రలు చేసుకుంటుడటం గమనార్హం. దీంతో ఈ కొన్ని సెగ్మెంట్లలో ఫుట్ ఫైట్ పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొత్త కొత్త పొత్తుల కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా హైదరాబాద్‌లోని సీపీఐఎం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెళ్లారు. శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో భట్టి మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని తమ్మినేనిని భట్టి కోరారు. కాగా, తెలంగాణలో సీపీఐఎం పార్టీ ఒకే ఒక్క నియోజకవర్గంలో పోటీ చేస్తోంది. భువనగిరి నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ బరిలో ఉన్నారు. ఇవాళ నామినేషన్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో భువనగిరి మినహా మిగిలిన 16 నియోజకవర్గాల్లో సీపీఐఎం పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బీజేపీ సర్కార్ కక్ష గట్టింది

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన కూతురు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ పై తాజాగా కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు మే 13న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు లోక్ సభ అభ్యర్థులు, కీలక నాయకులతో బిఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్ లో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగానే మొదటిసారి కూతురు కవిత అరెస్ట్ పై స్పందించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నించింది. దాన్ని ముందే పసిగట్టి తాము అడ్డుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్ పై కేసులు పెట్టడం, అరెస్ట్ కు ప్రయత్నించడమే ఇప్పుడు తన కూతురు అరెస్ట్ కు కారణం అయ్యిందన్నారు.

బిఎల్ సంతోష్ పై కేసులు పెట్టడంతో కేంద్రంలోని బిజెపి సర్కార్ తమపై కక్ష గట్టిందని కేసీఆర్ అన్నారు. అందువల్లే తన కూతురు కవితను అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. డిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత పాత్ర వుందనడానికి ఎలాంటి ఆధారాలు లేవు... ఆమె రూ.100 కోట్లు కాదు 100 రూపాయల తప్పు కూడా చేయలేదని అన్నారు. ఆనాడు తప్పుచేసిన బిఎల్ సంతోష్‌ను శిక్షించడానికి గట్టిగా ప్రయత్నించి వుండకుంటే ఈనాడు కవిత అరెస్ట్ వుండేది కాదని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. తన కూతురు అరెస్ట్ రాజకీయ కుట్రేనని కేసీఆర్ అన్నారు.



# కాంగ్రెస్ ప్రధానులు పేదరికాన్ని పెంచి పోషించారు

- బీఆర్ఎస్ సర్కారు ప్రజల సొమ్మును లూటీ చేసింది
- మోదీ నేతృత్వంలో దేశంలో ఒక్క అవినీతి లేదు
- ట్రిపుల్ తలాక్ రద్దు చేసి ముస్లిం మహిళలకు విముక్తి
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



తెలంగాణ దక్షిణ భారతదేశానికి గేట్ వే లాంటిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. బీఆర్ఎస్ సర్కారు అవినీతి చేసి ప్రజల సొమ్మును లూటీ చేసిందని అన్నారు. మోదీ నేతృత్వంలోదేశంలో ఒక్క అవినీతి జరగలేదని పేర్కొన్నారు. 2027 వరకు ప్రపంచంలోనే భారత్ ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్లోని జరిగిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కేంద్రమంత్రులు రాజ్నాథ్ సింగ్, కిషన్రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ విధానాలను అవలంబిస్తోందని కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ మండిపడ్డారు. భవ్యమైన రామ మందిరం నిర్మించి ప్రాణ ప్రతిష్ట చేశామన్నారు. జమ్మూకశ్మీర్ 370 ఆర్టికల్ను రద్దు చేశామని గుర్తు చేశారు. ట్రిపుల్ తలాక్ను రద్దు చేసి ముస్లిం సమాజంలోని మహిళలకు విముక్తి కలిగించామని చెప్పారు. బీజేపీ రాజనీతి పార్టీనని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రాజనీతి పార్టీలు కాదని కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రధానులు పేదరికాన్ని పెంచి పోషించారని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదరికం నుంచి 15 కోట్ల మందిని బయటకు తీసుకువచ్చామని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చామని గర్వించారు. రక్షణ శాఖకు సంబంధించి అన్ని స్వదేశంలోనే ఉత్పత్తి చేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేశారు. కిషన్రెడ్డి నామినేషన్ కోసం తాను వచ్చానని, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా అద్భుతంగా పని చేశారని రాజ్నాథ్ సింగ్ కొనియాడారు. ఈ సందర్భంగా కిషన్రెడ్డి, ఈటల రాజేందర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని మల్కాజిగిరి బీజేపీ లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కిషన్‌రెడ్డి భుజాలపై ప్రధాని మోదీ అతిపెద్ద బాధ్యత పెట్టారని చెప్పారు. మోదీ పాలనలో ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కులం, మతం, ప్రాంతం భేదాలు లేకుండా కిషన్‌రెడ్డి సేవలు చేస్తున్నారని, సికింద్రాబాద్ ప్రజలు మరోసారి ఆయనను ఆశీర్వదించాలని కోరుతున్నట్లు ఈటల రాజేందర్ వెల్లడించారు. అంతకంటే ముందుగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్ సెగ్మెంట్ కు గాను రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు



# ప్రజల కోసం ఎన్నిసార్లయినా జైలుకి వెళ్తా..

మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ముమ్మాటికీ బీజేపీ మనిషేనని, కమలం పార్టీలోకి పోతాడని కాంగ్రెస్ మంత్రులే లీకులు ఇస్తున్నారని చెప్పారు. ఎన్నికల హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, లీకు, ఫేక్ కథనాలతో కాలం గడుపుతోందని జగదీశ్‌రెడ్డి దుయ్యబట్టారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెండంకెల సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు మృత దేహానికి నివాళులు అర్పించిన జగదీశ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిన్న జరిగిన నల్గొండ సభలో కేసీఆర్, కేటీఆర్ జైలుకి వెళ్లడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి విమర్శలు చేశారు. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూమ్ కట్టించి వారికి స్వాగతం పలుకుతామని చెప్పారు. రేపటి నుంచి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అంటే ఏంటో చూస్తారంటూ హెచ్చరించడంతో స్పందించిన జగదీశ్ రెడ్డి ఇవాళ ప్రతి విమర్శలు చేశారు.

# రేవంత్ రెడ్డి బీజేపీ ఏజెంట్

- మంత్రి పదవిలో ఒక్క మైనార్టీ నాయకుడు లేడా ?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు
- తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:



మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఒక్క మైనార్టీకి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. మైనార్టీలపై కాంగ్రెస్ ప్రేమ ఇదేనా? అని ప్రశ్నించారు. జహీరాబాద్‌లో శుక్రవారం రాత్రి హరీశ్‌రావు మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి పదవి ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క మైనార్టీ నాయకుడు కూడా దొరకలేదా అని ప్రశ్నించారు. గతంలో మైనార్టీ లేకుండా కేబినెటే ఉండేది కాదని గుర్తు చేశారు. తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పూర్తిగా మరిచిపోయిందని విమర్శించారు. వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు చెప్పారని హరీశ్‌రావు అన్నారు. వంద కాదు.. 120 రోజులయ్యింది.. హామీల అమలు ఎక్కడా? అని ప్రశ్నించారు. మూడు వేల మంది మైనార్టీ విద్యార్థులకు కేసీఆర్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చారని అన్నారు. పేద విద్యార్థులను విదేశాలకు పంపించి చదివించారని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక ఆ స్కీమ్ కూడా బంద్ అయ్యిందని తెలిపారు. రేవంత్ రెడ్డి బీజేపీ ఏజెంట్ అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి తీరు దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ కలిసి పని చేశాయని అన్నారు. కాంగ్రెస్ గెలిచాక గాంధీభవన్ ముందు టీడీపీ జెండాలు కనిపించాయని గుర్తు చేశారు. బీజేపీతో రేవంత్‌రెడ్డి మిలాఖత్ అయ్యిండని విమర్శించారు. రేవంత్ రెడ్డి పంపిన ఇద్దరు ఎమ్మెల్సీల పేర్లను గవర్నర్ వెంటనే ఆమోదించారని తెలిపారు. కానీ కేసీఆర్ పంపిన పేర్లను మాత్రం గవర్నర్ తిరస్కరించారని చెప్పారు. దీన్ని బట్టే బీజేపీతో అంటకాగుతున్నదెవరో తెలిసిపోయిందని అన్నారు. గుజరాత్ మోడల్ ఫెయిల్ అని రాహుల్‌గాంధీ అంటున్నారని.. అదే గుజరాత్ మోడల్ తెస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నారని విమర్శించారు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటే.. లవ్లీమాన్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని అన్నారు. ఒకవైపు అదానీని రాహుల్ గాంధీ తిడుతుంటే.. ఇంకోవైపు అదానీని రేవంత్ రెడ్డి కౌగిలించుకుంటున్నారని చెప్పారు.

# టెర్రరిస్టులను సరఫరా చేసే దేశం.. పిండి కోసం పాట్లు పడుతోంది



మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, దేశ రక్షణ వ్యవస్థను బలహీనపరిచిందని ఆరోపించారు. 'రక్షణ రంగంలో దేశం స్వావలంబన కోసం భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను భారత్ సరఫరా చేస్తోంది. ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణలు ఎగుమతి చేస్తోంది' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన ఆయన.. ఉగ్రవాదులను సరఫరా చేసే పొరుగుదేశం, నేడు పిండి కోసం పాట్లు పడుతోందని విమర్శించారు. ఫ్రాన్స్ తయారుచేసిన రఫేల్ యుద్ధ విమానాలు భారత్‌కు రావడం విపక్ష పార్టీకి ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే పేదలకు ఉచితంగా రేషన్ అందించే కార్యక్రమాన్ని మరో ఐదేళ్లు పొడిగించామన్నారు. దీనిద్వారా దాదాపు 80 కోట్ల మంది లబ్ధి పొందుతారని అన్నారు. రామజన్మభూమిబాబ్రీ మసీదు కేసులో కక్షిదారుగా ఉన్న ఇక్బాల్ అన్సారీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఆహ్వానాన్ని ఆయన అంగీకరించడం గొప్ప విషయమన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటంపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.



# పోషకాహార లోపం సంకేతాలు - నివారణ

విటమిన్లు, ఖనిజాలు మన శరీరం తన సాధారణ విధులను నిర్వహించడానికి అవసరమయ్యే సూక్ష్మపోషకాలు. అయితే, ఈ సూక్ష్మపోషకాలు మన శరీరంలో ఉత్పత్తి కావు, వీటిని మనం తినే ఆహారం నుండే పొందాలి. ఇవి మన ఆరోగ్యానికి చాలా కీలకమైనవి. వీటిలో శరీరానికి ఏ విటమిన్, మినరల్ లోపం ఏర్పడినా అది తీవ్రమైన, ప్రాణాంతక పరిస్థితులను కలిగిస్తుంది. శరీరంలో రక్షణ వ్యవస్థకు కూడా వీటి అవసరం ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ అనేది బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాలు వంటి హానికారక సూక్ష్మజీవుల నుండి టాక్సిన్స్ అని పిలిచే రసాయనాల ప్రభావాల నుంచి శరీరాన్ని రక్షించే ఒక వ్యవస్థ. కాబట్టి రోజూ వారీగా శరీరానికి విటమిన్లు, ఖనిజాలు అవసరం అవుతాయి.

### విటమిన్లు, ఖనిజాలు లభించే ఆహారాలు

విటమిన్లు సేంద్రీయ పదార్థాలు, ఇవి సాధారణంగా కొవ్వులో కరిగేవి లేదా నీటిలో కరిగేవిగా ఉంటాయి. వివిధ అధ్యయనాలు, ఆరోగ్య నిపుణుల ప్రకారం మన రోగనిరోధక వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి శరీరానికి ప్రతిరోజూ విటమిన్లు A, D, C, E, B6, B12లతో పాటు ఫోలేట్, జింక్, ఇనుము, రాగి, సెలీనియం వంటి మినరల్స్ అవసరం. ఈ సూక్ష్మపోషకాలు ఏ విధంగా పొందవచ్చో చూద్దాం.

### విటమిన్ ఎ

శరీరానికి ఇన్ఫెక్షన్లు సోకకుండా, ముఖ్యంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో ఈ పోషకం చాలా కీలకం. మన శరీరం స్వయంగా తయారు చేసుకోని సూక్ష్మపోషకాల్లో ఇది ఒకటి. ఆకుకూరలు, క్యారెట్లు, పెరుగు, గుడ్లు వంటి ఉత్పత్తుల నుండి, అలాగే సాల్మన్, ట్యూనా మొదలైన కొవ్వు చేపలను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా విటమిన్ ఎ లభిస్తుంది.

### విటమిన్ సి

ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో లేదా వాటి ప్రభావాన్ని తగ్గించడంలో విటమిన్ సి కీలకం. నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది, అలాగే బచ్చలికూర, కాలే, క్యాప్సికమ్, మొలకలు వంటి వెజిటెబుల్స్, స్ట్రాబెర్రీ, బొప్పాయి వంటి పండ్ల నుండి కూడా పొందవచ్చు.

### విటమిన్ డి

అధ్యయనాల ప్రకారం, వైరస్ ఇన్ఫెక్షన్లు సోకిన చాలా మందిలో విటమిన్ డి లోపం ఉన్నట్లు గుర్తించారు. జలుబు, ఫ్లూ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి విటమిన్ డి అవసరం. ఇది నేరుగా సూర్యరశ్మి నుంచి పొందవచ్చు. అలాగే సాల్మన్ చేప, సార్డినెస్, హెర్రింగ్, మాకేరెల్ వంటి కొవ్వు చేపలు,ఎర్ర మాంసం, కాలేయం, గుడ్డు సొనల నుండి విటమిన్ డి లభిస్తుంది.

### విటమిన్ ఇ

విటమిన్ ఇ అనేది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. శరీరంలో జరిగే సుమారు 200 బయోకెమికల్ ప్రతిచర్యలకు ఈ పోషకం అవసరం. ఇది శరీరానికి అంటువ్యాధుల నుండి పోరాడటానికి కూడా సహాయపడుతుంది. బాదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు గింజలు, హాజెల్ నట్స్, అలాగే పొద్దుతిరుగుడు, కుసుమ, సోయాబీన్ నూనె వంటి అధిక కొవ్వు మొక్కల ఆహారాల నుండి విటమిన్ ఇ పొందవచ్చు.

### జింక్

జింక్ లోపం వలన తెల్ల రక్తకణాలలోని లింఫోసైట్ల నిర్మాణం, వాటి క్రియాశీలత బలహీనడుతుంది. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తికి దారితీస్తుంది. నత్తగుల్లలు, పీత, ఎండ్రకాయలు, మటన్, చిక్‌పీస్, జీడిపప్పు, బీన్స్ వంటి ఆహారాల ద్వారా జింక్ లభిస్తుంది.

### సెలీనియం

ఈ యాంటీ ఆక్సిడెంట్ బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షించడానికి, క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరం. బ్రెజిల్ గింజలు సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇంకా ట్యూనా, హాలిబట్, హామ్, టర్కీ, కాటేజ్ చీజ్ వంటి ఆహారాల నుండి కూడా పొందవచ్చు.

### ఫోలేట్

**శరీరం ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలను ఏర్పరచడంలో సహాయపడటానికి ఈ సూక్ష్మపోషకం కీలకం. న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ అనే పుట్టుకతో వచ్చే లోపాల ప్రమాదాన్ని తగ్గించడానికి కూడా ఫోలేట్ అవసరం. మీరు ఈ పోషకాన్ని ఆకుకూరలు, బ్రోకలీ, బ్రస్సెల్స్ మొలకలు, బఠానీలు, చిక్‌పీస్, కిడ్నీ బీన్స్, తృణధాన్యాల నుండి పొందవచ్చు.**



- Dr.మనోజ్ కుమార్ (Medical Officer)

# కిషన్ రెడ్డి గెలిచే పరిస్థితి లేదు

- బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి
- రైల్వేస్టేషన్‌లో లిఫ్టులు, ప్రారంభించడం, కుర్‌కురే ప్యాకెట్లు పంచడమే కేంద్రం చేసింది
- కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి చేసిందేమీ లేదు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. సికింద్రాబాద్‌లో గెలిచే పరిస్థితి లేదని గ్రహించే కిషన్ రెడ్డి ప్రజలకు నివేదిక పేరిట ఓ పత్రాన్ని విడుదల చేశారన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు ఇచ్చిందని కిషన్ రెడ్డి అంటున్నారని రావుల అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి రూ.46 వేల కోట్లను తీసుకొచ్చానని కిషన్ రెడ్డి బీరాలు పలుకుతున్నారని విమర్శించారు. ఒకవేళ నిజంగా ఆ నిధులు తీసుకొస్తే.. ఎక్కడైనా సరే పనుల రూపంలో కనిపించాలి కదా అని ప్రశ్నించారు. అన్ని నిధులు తీసుకొస్తే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా బీజేపీ ఎందుకు గెలవలేదని అడిగారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి ఉంటే.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన ముగ్గురు బీజేపీ ఎంపీలు ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు. రైల్వేస్టేషన్‌లో లిఫ్టులు, పంపులు ప్రారంభించడం, కరోనా సమయంలో కుర్‌కురే ప్యాకెట్లు పంచడం తప్ప కిషన్ రెడ్డి సాధించిందేంటని రావుల శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. ఓటమి భయంతోనే కిషన్ రెడ్డి నివేదికలంటూ ప్రజలను భ్రమల్లో పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలకు బీజేపీ నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్రమంత్రిగా తెలంగాణ అభివృద్ధి కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను కూడా



బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు కిషన్ రెడ్డి ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. రాజ్యాంగ పరంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను కూడా కిషన్ రెడ్డి బీజేపీ అకౌంట్‌లో వేసుకుంటే ఎలా అని ప్రశ్నించారు.

కిషన్ రెడ్డి తనకు తాను క్లీన్ ఇమేజ్ ఉన్న వ్యక్తిని అని చెప్పుకుంటే ఎలా అని రావుల శ్రీధర్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు కూడా క్లీన్ ఇమేజ్ ఉందని ఆయన స్పష్టం చేశారు. తనకు కేసీఆర్ గౌరవం ఇవ్వలేదని కిషన్ రెడ్డి అంటున్నారని.. తెలంగాణకు గౌరవం ఇవ్వని కిషన్ రెడ్డికి కేసీఆర్ గౌరవం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఇన్ని రోజులు ప్రజల్లో లేని కిషన్ రెడ్డి ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయని బయలేరాడని అన్నారు. కిషన్ రెడ్డి ఎన్ని రిపోర్టులు ఇచ్చినా ఆయన అసలైన రిపోర్టు ప్రజల దగ్గర ఉందన్నారు. వాళ్లే ఈ ఎన్నికల్లో కిషన్ రెడ్డికి సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.

# కాంగ్రెస్ ను జనం ఎలా నమ్మాలి?

- రూ. 500 బోనసే ఇవ్వలేదు
- ఇక రుణమాఫీ చేస్తామంటే నమ్మేదెలా?
- తాలు, తరుగుతో పని లేకుండా వడ్లు కొనాలి
- బీజేపీ ఎంపీ బండి సంజయ్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్వింటాల్ ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో హుస్నాబాద్‌కు చెందిన పలువురు సర్పంచులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరికి బోనస్ ఇవ్వకుండానే పార్లమెంటు ఎన్నికల తర్వాత రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటే నమ్మేది ఎవరని నిలదీశారు. తాలు, తరుగు తేమతో పని లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

దేశానికి రక్ష మోదీనేనని చిన్నపిల్లవాడు మొదలు ముసలి తాత వరకు అందరూ ముక్తకంఠంతో నినదిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. బీజేపీకి 370 సీట్లకు పైగా రావడం ఖాయమైందని, ఈ విషయం తెలిసిన తర్వాత కాంగ్రెస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాలా చోట్ల పంట నష్టపోయి అల్లాడుతున్న రైతులు నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.



బీజేపీకి రూ.500 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇస్తే లిక్కర్ స్కామ్ నిందితుడు శరత్ చంద్రారెడ్డికి కోర్టు బెయిల్ ఇచ్చిందంటూ పొన్నం చేసిన వ్యాఖ్యలను బండి సంజయ్ దగ్గర మీడియా ప్రస్తావించగా.. గౌరవ న్యాయస్థానాలపైనా అభాండాలు మోపడం నీచమని విమర్శించారు. అధికారంలో ఉంటూ ఏది పడితే అది మాట్లాడుతుంటే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఇది ముమ్మాటికీ కోర్టు ఉల్లంఘన పనేనని స్పష్టం చేశారు. కోర్టుకు అవినీతిని ఆపాదించడం క్షమించరాని నేరమని అన్నారు. ఎంతోమంది కాంగ్రెస్ నేతలు కూడా జైలుకు వెళ్లి బెయిలు తెచ్చుకున్నారని, అంతమాత్రాన కోర్టుపై అవినీతి అభాండాలు వేస్తారా? దీనిపై పార్టీ నాయకత్వంతో చర్చించి న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు.



# కాంగ్రెస్‌లో చేరిన కేటీఆర్ బావమరిది

రేవంత్ సమక్షంలో చేరిక • మధ్యవర్తిత్వం నడిపిన మైనంపల్లి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ పార్టీకి మరో గట్టి షాక్ తగింది. కేటీఆర్ బావమరిరి ఎడ్ల రాహుల్ రావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ రావు స్వయాన కేటీఆర్ బావమరిది అని.. శైలిమకు సోదరుడు అని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది.. అయితే రాహుల్ రావు కేవలం దూరపు బంధువు మాత్రమేనని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ బీఆర్ఎస్ పార్టీ షాక్ ల మీద షాక్ లు తగులుతూనే ఉన్నాయి. ఎడ్ల రాహుల్ రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి.. రాహుల్ రావుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు



# ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు

## జూన్ 12 న పాఠశాలలు రీ-ఓపెన్



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. మార్చి 15 నుంచి తెలంగాణలో ఒంటిపూట బడులు ప్రారంభం కాగా.. ఏప్రిల్ 23తో ఇవి ముగియనున్నాయి. ఇక రాష్ట్రంలోని అన్ని స్కూల్స్‌కి లాస్ట్ వర్కింగ్ డే కానుంది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నట్టు విద్యాశాఖ వర్గాల నుంచి వస్తోన్న సమాచారం. జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తిరిగి రీఓపెన్ కానున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. మార్చి 18 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. సమ్మర్ హాలిడేస్ ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమవుతాయి. అలాగే జూన్ 13 వరకు ఈ వేసవి సెలవులు కొనసాగుతాయని సమాచారం. అంటే దాదాపుగా 50 రోజులు ఈసారి ఏపీలోని స్కూల్స్‌కి వేసవి సెలవులు ఉండనున్నాయి.

# కేసీఆర్ అన్న కొడుకుపై మరో కేసు

- భూ కబ్జా కేసులో ఇప్పటికే ఫిర్యాదులు
- సాఫ్ట్ వేర్ ఉద్యోగితో పాటు మరో ఐదుగురు కేసు
- గెస్ట్ హౌజ్‌లో బంధించి దాడి చేశారని టెక్కీ ఆరోపణ
- కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

భూకబ్జా కుంభకోణంలో ఈ నెల మొదట్లో అరెస్టయిన తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అన్న కొడుకు కల్వకుంట్ల తేజేశ్వర్ రావుపై అలియాస్ కన్నారావుపై హైదరాబాద్ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫిర్యాదు మేరకు తేజేశ్వర్‌తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. తనను గెస్ట్ హౌజ్‌లో బంధించి దాడి చేశారన్న టెక్కీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బంధువులతో ఏర్పడ్డ భూవివాద పరిష్కారం కోసం కన్నరావును సంప్రదించినట్లు టెక్కీ విజయ్ వర్ధన్‌రావు పోలీసులకు తెలిపాడు. తన వద్ద నగదు, బంగారం ఉందని బిందు మాధురి అలియాస్ నందిని ద్వారా తెలుసుకున్న కన్నా రావుతో పాటు నందిని తదితరులు అతన్ని అతిథి గృహంలో నిర్బంధించి నగదు, బంగారం దో



చుకున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కిడ్నాప్, దోపిడీ, క్రిమినల్ బెదిరింపుల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా భూకబ్జా ఆరోపణలపై ఏప్రిల్ 2న ఆదిబట్ల పోలీసులు కన్నరావును అరెస్టు చేసిన విషయం విధితమే. భూవివాదానికి సంబంధించి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో కన్నారావుతోపాటు పాటు మరో 37 మందిపై గత నెలలో కేసు నమోదైంది.

# చిలుకూరికి పోటెత్తిన భక్తులు

- ఒక్కసారిగా ట్రాఫిక్ జామ్
- సంతాన భాగ్యం కోసం గరుడ ప్రసాదం పంపిణీ చేస్తామంటూ ఆలయ అర్చకుడి ప్రకటన
- దాదాపు లక్ష మంది వెళ్లినట్టు అంచనా

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయంలో గరుడ ప్రసాదం పంపిణీ నిలిపివేసినట్టు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ తెలిపారు. ప్రసాద వితరణపై విస్తృత ప్రచారం నేపథ్యంలో భారీగా భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు చేరుకోవడంతో చిలుకూరు భక్త జనసంద్రంగా మారింది. ప్రసాదం పంపిణీపై ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్పందించారు. ''సంతాన భాగ్యం కోసం వచ్చిన చాలా మంది భక్తులకు గరుడ ప్రసాదం పంపిణీ చేశాం. మేం



ఆశించిన దానికంటే వెయ్యి రెట్లు భక్తులు రావడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలయంలో గరుడ ప్రసాదం వితరణ నిలిపివేశాం. రేపు, ఎల్లుండి ప్రసాదం పంపిణీ ఉండదు'' అని స్పష్టం చేశారు. చిలుకూరు మార్గంలో ఉదయం దాదాపు 10 కి.మీ పైగా వాహనాలు నిలిచిపోయాయి. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు లక్ష మంది వరకు వాహనాల్లో వెళ్లినట్లు అంచనా. దీంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు.. స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వేకువజాము నుంచి ఉదయం 10.30 గంటల వరకు 60వేలకు పైగా భక్తులు ఆలయానికి వచ్చారని మెయినాబాద్ సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంకా వస్తూనే ఉన్నారని చెప్పారు. దేవస్థానం నిర్వాహకులు తెలిపిన మేరకు అంచనా వేసి బందోబస్తు ఏర్పాటు చేశామని.. 5 వేల మంది వరకు వచ్చే అవకాశముందని తమకు చెప్పారన్నారు. ఊహించిన దాని కంటే అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ మార్గంలో ప్రయాణికులు రావొద్దని కోరారు.



## ప్రభుత్వ పాఠశాల భవనానికి హైటెక్ హంగులు

- రూ. 2 లక్షలతో పాఠశాలకు మరమత్తులు
- బీఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను హైటెక్ తరహాలో అభివృద్ధి చేస్తామని భారత్ సేవా సహకార ఫోరం (బీఎస్ఎస్ఎఫ్) చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అన్నారు. యాచారం మండలంలోని గున్గల్ ప్రభుత్వ పాఠశాల భవనానికి నూతనంగా రంగులు వేయడం కోసం దాదాపు రూ. 2 లక్షలు చెక్కును ఆ సంస్థ ప్రతినిదులు మహ్మద్ సాబేర్, నాగేశ్వర్ రావు నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు రంగారెడ్డి కోరిక మేరకు పురాతన దశకు చేరుకున్న గున్గల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను కొత్తదనం చేకూర్చాలనే ఉద్దేశ్యం తో పాఠశాల భవనానికి రూ .రెండు లక్షల తో రంగులు వేయించడం జరుగుతుందన్నారు. రూ. 25 వేలు వెచ్చించి మరికొన్నీ సిమెంట్ పనులు చేయించడం జరుగుతుందని తెలిపారు. నిరంతరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు, ఎంతో మందికి అండగా నిలుస్తున్న ఆ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపద్యాయుడు పాండు రంగరెడ్డి , ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు

# బహుజనుల ప్రజా గొంతుక వనం సుధాకర్

- పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించండి
- భారీ ర్యాలీ తో నామినేషన్ దాఖలు చేసిన ఎంసీపీఐ(యు )అభ్యర్థి వనం సుధాకర్
- ఎంసిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపు




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ,ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక చేవెళ్ల పార్లమెంటు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బి ఎల్ యఫ్ బలపరిచిన ఎంసిపిఐ (యు) అభ్యర్థి వనం సుధాకర్ ను గెలిపించాలని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్ ఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కామ్రేడ్ వనం సుధాకర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న సంపదని ఉన్నత వర్గాలకు దోచి పెడుతూ అంబానీ ఆదానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మేస్తున్నారని విమర్శించారు.మతం పేరా దేవుళ్ళ పేరా విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గర లోనే ఉన్నాయని దుయ్యబట్టారు. ప్రజలు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మను ధర్మశాస్త్రాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతాఉంటే నల్ల చట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడని ,దానికి రైతాంగం వేలాదిమంది దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం చేస్తే తర్వాత దిగివచ్చి ముక్కు చెంపలు వేసుకుని మోడీ దిగివచ్చి నల్ల చట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్నాడని ఆయన గుర్తు చేశారు.నేడు ప్రజలు వాటి ఫలితాలనుఅను భవిస్తున్నారన్నారు.ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న వనం సుధాకర్ ను రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ , వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, పల్లె మురళి,ఎ పుష్ప,గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, వికారాబాద్ జిల్లా నాయకులు పి శేఖర్, సంగమ్మ,కిష్టయ్య, అనంతమ్మ,బి వై కే ఎస్ రాష్ట్ర నాయకులు కండెల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు హరీష్ గౌడ్, యార్లగడ్డ రాంబాబు, డి లక్ష్మి ,బి.విమల, గూడ లావణ్య,బుసాని రవి, నాగభూషణం ,ఎండీ సుల్తాన్ బేగం, అమీనా బేగం, రజియా బేగం, కీర్తి, జయ లక్ష్మి, శ్రీలత, రాజు,రాధ, వెంకటమ్మ రాములమ్మ, స్టాలిన్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం

- సంక్షేమం, అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉంటా
- సునీత మహేందర్ రెడ్డి

**విశాలభారతి, కూకట్ పల్లి:** పేద ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉధృతం చేశారు,ముందుగా కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ వద్ద వినాయక టెంపుల్ లో పూజలు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుండి పాదయాత్ర చేస్తూ కాలనీ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నాకోసం మీరు ఒక నెల కష్టపడితే మీకోసం నేను ఐదు సంవత్సరాలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నా స్పష్టం చేశారు. కార్యకర్తల కృషిని పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టు కుంటుందన్నారు. త్వరలో ఇందిరమ్మ కమిటీలు వేస్తామని వారికి గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ హయాంలో అన్ని సంక్షేమ పథకాలు ధనవంతులకు,బీ ఆర్ ఎస్ నేతలకు చెందాయని,పేదల నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన అల్లాపూర్ డివిజన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తామన్నారు. ఎంపీ సీట్లు గెలుచుకోవడం ద్వారా తెలంగాణలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడానికి మార్గం సుగమమవుతుందన్నారు. కూకట్పల్లిలో 100 పడకల ఆసుపత్రి కాలేజీ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్వే రిపోర్ట్ లు అన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని లక్ష మెజార్టీతో ఎంపీ సీటు గెలుస్తామని రమేష్ పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం బి బ్లాక్ అధ్యక్షుడు,తూము వేణు నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వెంటే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు

- హస్తం గుర్తుకు ఓటు వేద్దాం అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ఆ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ల్ తనయుడు ఆర్యన్ రెడ్డి,స్థానిక నాయకులు ఇలియస్ షరీఫ్, వీరేందర్ గౌడ్ గారు,మన్నెపల్లి సాంబశివరావులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,మహిళలు,ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

- అక్కడికక్కడే ఇద్దరు మృతి
- మరో నలుగురికి తీవ్ర గాయాలు




**పటాన్ చెరు,విశాలభారతి:** ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు పైన తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం... హైదరాబాద్ లో నివాసం ఉండే ఒక కుటుంబం కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా నుంచి ఇన్నోవా కారులో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు. కొల్లూరు ఎగ్జిట్ నెంబర్ 2 బాహ్య వలయ రహదారిపై(ఓఆర్ఆర్) ఎదురుగా వెళ్తున్న లారీని ఇన్నోవా కారు బలంగా ఢీ కొట్టింది. సంఘటన స్థలం లోనే ఇన్నోవా కారు నడుపుతున్న డ్రైవర్ మహమ్మద్ మునోవర్ (35), అతని ప్రక్కన కూర్చున్న ఫాతిమా బేగం అనే మహిళ ఇరువురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన నలుగురు వ్యక్తులను పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. అలాగే మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పదాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారిని కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డిల సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి నుండి బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మైనార్టీ మహిళా అధ్యక్షురాలు షేక్ బీబీ,శ్యామల,నికత్ ఫాతిమా తో పాటు పలువురు కీలక నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి సోదరుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ విజయదూ విమోగించాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేసే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ కాంగ్రెస్ లోకి యువత

**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కాంగ్రెస్ లోకి వలసలు పెరుగుతున్నాయి. పలువురు నేతలు బీ ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరగా.. బిఆర్ఎస్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో హస్తం కాదువా కప్పుకొన్నారు.యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మమ్మద్ హైదర్ ఆధ్వర్యంలో వార్డ్ 2కి చెందిన యువకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. యూత్ నాయకులు ఇమ్రాన్ ఆన్ సారి గ,నిజ్జు బాయ్,అజాస్ సయ్యద్, ఆమీర్ తదితరులు జాయిన్ అయ్యారు.



## భువనగిరిలో బీజేపీ గెలుపు తథ్యం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఎన్ ఎస్ ఆర్ నగర్ కాలనీలో బీజేవైఎం మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ కుంభం శివ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, మున్సిపల్ అధ్యక్షుడు తూల్లా నర్సింహగౌడ్ పాల్గొని బీజేపీకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం ఖాయమన్నారు. మోదీ నేతృత్వంలో మరోసారి బీజేపీ అధికారం చేపట్టడం అనివార్యమని అన్నారు. తెలంగాణలో బీజేపీకి అత్యధిక సీట్లు రానున్నాయని జోస్యం చెప్పారు. భువనగిరి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ విజయం తథ్యం అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నికల సమయంలోనే కనిపిస్తారని, ప్రజా సమస్యలు వారికి పట్టవని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు అయిన నర్సయ్య గౌడ్ ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు అల్వాల్ రెడ్డి, యువ మోర్చా తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు దార వెంకటేష్, ఓబీసీ మోర్చా కార్యదర్శి రాజ్ కుమార్, బూత్ అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతుల అవసరాలను తీర్చాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి** దేవరుప్పుల, విశాలభారతి: ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతుల శ్రేయస్సు కొరకు పాటుపడి రైతుల అవసరాలను తీర్చాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.దేవరుప్పుల మండలం,చిన్న మదూర్ గ్రామానికి చెందిన మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాముని నరసింహస్వామి కోలుకొండ గ్రామంలో మారుతి ఫర్టిలెజర్&సీడ్స్& పెస్టిసైడ్ షాప్ ను నూతనంగా ఏర్పాటు చేయగా ఆ షాపును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు నాన్యమైన విత్తనాలు ఎరువులు సరఫరా చేసి వారి అభ్యున్నతికి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## భువనగిరిలో ఎగిరేది ఎర్రజెండానే

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో జరిగిన భారీ ప్రదర్శన బహిరంగ సభకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ సీపీఎం నాయకులు తరలివెళ్లారు. రాగన్నగూడ లోని ఆ పార్టీ కార్యాలయం నుంచి వాహనాల్లో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ పార్టీ కన్వీనర్ డి. కిషన్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల రథసారధి, కార్మిక, కర్షక వారది, పేదల పెన్నిధి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను ప్రజలు ఆదరించి అభిమానించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల నాయకులు వారి వారి రాజకీయ, వ్యాపార స్వ ప్రయోజనాల కోసం రోజుకో జెండా మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని కొని చేస్తున్నారని వారేనాడు ప్రజా సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ధన ప్రభావంతో మత విద్వేషాలతో ప్రజల్ని మభ్యపెట్టి రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవాలని చూసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం జె ప్రకాష్ కారత్, సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఏం సత్యనారాయణ, ఐ భాస్కర్, కొండిగరి శంకర్, ఐ కృష్ణ, కే వెంకటకృష్ణ, జె ఆశీర్వాదం, కె అరుణ్ కుమార్, బి మాల్యాద్రి, కె సత్యం,యం.యాదయ్య, పి.శ్రీను, సాయి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రచార హోరు

**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మొదటి,మూడో వార్డ్ లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సతీమణి రాగిడి రజిని లక్ష్మారెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్ తో కలిసి కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అంబేద్కర్ , శ్రీరాంనగర్, గాంధీ నగర్, బ్యారెస్ లైన్, కంటోన్మెంట్ క్వార్టర్స్ లో క్యాంపెయిన్ నిర్వహించిన ఆమె.. ప్రజలంతా తనకు మద్దతు పలకాలని కోరారు. అందరూ దీవెనలు అందించి, భారీ మెజార్టీతో తనను గెలిపించాలని విన్నవించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలతో పాటు మల్కాజ్ ఎంపీ ఎన్నికల్లోనూ గులాబీపార్టీకే ఓటేయాలని నివేదిత సాయన్న కోరారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. పెద్ద తోకట్ట, కంసాలి బజార్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. పెద్దవాళ్ల ఆశీర్వాదం తీసుకుంటూ ముందుకు సాగారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత అందించిన సేవలను గుర్తుచేశారు. కంటోన్మెంట్ లో అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదని వివరించారు. గులాబీపార్టీతోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ప్రచారంలో గులాబీశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గులాబీ జెండాల రెపరెపలతో క్యాంపెయిన్ హోరెత్తింది.ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు ఉమేశ్, సంధ్య, స్వరూప, గీత, సబిత, అనిల్ , చిన్న, రాకేశ్, సచ్చు, మధు, అశోక్, శేఖర్, శ్రీను, సాధిక్, అక్తర్, అహ్మద్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఈసీఎస్ సమావేశానికి ప్రో.బి.రవీందర్ రెడ్డికి ఆహ్వానం

■ సూపర్ కేఫాసిటర్స్ పై ఓరల్ ప్రజంటేషన్



**సికింద్రాబాద్ ,విశాలభారతి:**అమెరికా ఎలాక్ట్రో కెమికల్ సొసైటీ వారు నిర్వహించే 245 వ, ఈసిఎస్ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఫిజిక్స్ విభాగం ( భౌతిక శాస్త్రం ) అసోసి యేట్ ప్రొపెసర్ బుర్రెడ్డి రవీందర్ రెడ్డికి ఆహ్వానం పంపారు. మే నెల 26 నుండి 30 వరకు అమెరికా లోని శాన్ ఫ్రాన్సెస్ నగరంలో జరగనున్న ఈసీఎస్ సమావేశంలో ప్రో.రవీందర్ రెడ్డి సూపర్ కేఫాసిటర్స్ అనే తన పరిశోధన పత్రాన్ని ఓరల్ ప్రజంటేషన్ ను 20 నిమిషాల పాటు తన పరిశోధన అంశంలో ఉన్న ప్రధాన ఉద్దేశ్యన్ని వివరించనున్నారు. నూతనంగా దే శవ్యాప్తంగా వస్తున్న ఎలక్ట్రికల్ వాహనాల్లో ఉపయో గించే బ్యాటరీ మరియు సూపర్ కేఫాసిటర్స్ యొక్క శక్తిని మరింత పెంచడమే తన పరిశోధన పత్రములో ఉన్న ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రో.రవీందర్ రెడ్డి 33 పబ్లికేషన్స్ కలిగి ఉన్నారు. పలువురు విద్యార్థులచే పీహెచ్డీ చేస్తున్నారు. ఒకరు పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రొపెసర్స్ ,ఉద్యోగులు, మిత్రులు, విద్యార్థులు రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

■ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

**దేవరుప్పుల, విశాలభారతి:** అంగన్వాడి కేంద్రంలో కన్న తల్లికి తన బిడ్డ మాట్లాడే మాటలు తెలువకముందే కన్న చిన్న పిల్లలను ఈ రోజులలో అంగన్వాడి కేంద్రంలో చేరుస్తున్న తరుణం. తదనంతరం అంగన్వాడీ కేంద్రంలోని ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కంటే ముందు సెంటర్ లో ఆట, పాటలు, చిలిపి చేష్టలతో టీచర్లు పిల్లల మనసు అర్థం చేసుకొని వారి అనుగుణంగా చిన్నారులు బాగుపడే విధంగా ఇప్పుడు పాఠశాలలకు ప్రమోట్ చేస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. దేవరుప్పుల మండలంలోని చిన్నమదూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే, ఈసిసిఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. పిల్లలను పట్టభద్రులుగా అలకరించి సర్టిఫికెట్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి మురిపిపోతూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నసీరుద్దీన్ ఏఎన్ఎమ్ లు, ఆశాలు, కరోబార్, మహిళలు, ఏడబ్ల్యుటిఎస్ భారతి ఇందిరా ఎడబ్ల్యూహెచ్ఎస్ సైదమ్మ శివమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# లౌకిక ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలి

■ కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు

**మరిపెడ, విశాలభారతి:** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలని వారిని ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యంగా పని చేయాలని, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలు సామాజిక శక్తుల కర్తవ్యం అనే అంశంపై విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలలో మనుస్మృతి శక్తులకు రాజ్యాంగ శక్తులకు మధ్య ప్రధాన పోటీ నెలకొని ఉందని మనుస్మృతి వారసురాలుగా ఉన్న బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. 2018 సంవత్సరంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచార నిరోధక చట్టంను నీరుగార్చే కుట్రలు కుతంత్రాలు బిజెపి చేసిందన్నారు. దానికి వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతిఘటన రావడంతో తోకముడిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగానికిప్రమాదగంటికలు మోగుతాయని పేర్కొన్నారు. మనుస్మృతి చాందస భావాలను దేశంలో పెంచి పోషిస్తూ రాజ్యాంగ రద్దుకు కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పనికిరాదని పలుమార్లు ఆర్ ఎస్ ఎస్ బీజేపీ లు ప్రకటించయన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కెవిపిఎస్ మాజీ జిల్లా నాయకులు పాల్వాయి దుర్గయ్య, కందుకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు

**కేతేపల్లి, విశాలభారతి:** ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డిఆర్డిఓ టి.నాగిరెడ్డి తెలిపారు. శాలిగౌరారం, కేతేపల్లి మండలాలకి సంబంధించిన ఎంపిడిఓ, ఎంపీఓ,ఎ ఈఈ, ఆర్ డబ్ల్యు ఎస్,పంచాయతీ సెక్రటరీలు ఇతర మండల స్థాయి సిబ్బంది తో కేతెపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ సురక్షిత త్రాగు నీరు సరఫరా, ధాన్యం కొనగోలు కేంద్రాల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాలల పనితీరు, స్కూల్ పిల్లలకు యూనిఫాం కుట్టి అందించుట, ఉపాధి హామీ పథకం అమలు, సేర్ఫ్ పథకాల అమలు పై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, ముఖ్యంగా వేసవి దృష్ట్యా త్రాగునీరు సరగారాలో జాప్యం ఉండోద్దని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఇఒ శ్రీనివాస రావు, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

■ సీఎం రేవంత్ రెడ్డి సభను సక్సెస్ చేయాలి

■ నేడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు సీఎం రాక

■ మెదక్ ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ

■ హెలీ ప్యాడ్ స్థలం, మీటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

■ పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు, నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు(మెదక్),విశాలభారతి:**మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ ఇంచార్జ్ కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ కు రానున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభను విజయవంతం చేయాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి మొదటిసారిగా జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నారు. ఇందుకోసం స్థానికంగా ఉన్న సీఎస్ఐ గ్రౌండ్ లో సీఎం రాక కోసం హెలీ ప్యాడ్ స్థలం, రామదాస్ చౌరస్తాలో జరిగే మీటింగ్ ఏర్పాట్లను ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి శుక్రవారం మంత్రి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల పనులపై ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు హనుమంతరావు ఆధ్వర్యంలో సీఎం కార్యక్రమం ఏర్పాటు బాధ్యత చూస్తున్నారని తెలిపారు. సిఎం బహిరంగ సభలో పాల్గొంటారని, రాందాస్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ ఉంటుందని చెప్పారు. బహిరంగ సభకు జన సమీకరణ కోసం ఇప్పటికే మెదక్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గాలలోని ముఖ్య నేతలు, నాయకులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ మెదక్ గడ్డపై ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించేందుకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, రాజ్యసభ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మిషన్15 ఆపరేషన్ గా ముందుకెళ్లాలని ఇదివరకే సూచించారని తెలిపారు. అందులో మెదక్ అభ్యర్థి గెలుపు కూడా ఒకటి అన్నారు. రేపటి సీఎం సభ నీలం మధు గెలుపుపై ప్రభావం చూపనుందన్నారు. సీఎం సభ విజయంతానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి పార్టీ నేతలు నాయకులపై ఉందన్నారు. నామినేషన్ కార్యక్రమంతో పాటు ముఖ్యమంత్రి సభను సక్సెస్ చేయాలని మంత్రి కొండా సురేఖ కోరారు.

**బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు రాదు..**

**- మెదక్ పార్లమెంటులో మూడో స్థానం**

**- మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మెదక్ సెగ్మెంట్లో ఆ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం ఎంపీ అభ్యర్థి మధు విజయానికి సంకేతం అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, వివిధ నియోజకవర్గాలు, మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలి

■ జంక్షన్, గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.

■ అండర్ పాసేజ్ లు ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలి




**సూర్యాపేట, విశాలభారతి:** రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ జాతీయ రహదారుల భద్రత సంస్థ, జి ఎంఆర్ సంస్థ, ఎన్ హెచ్ .65 కలిగిన సర్కిల్ ఇన్స్పెక్టర్స్, ఎస్ ఐ లతో రోడ్డు భద్రత సమావేశం నిర్వహించడం జరిగినది. ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 80 కిలోమీటర్లు విస్తరించి ఉన్నది, ఈ మార్గం వాణిజ్య రవాణా పరంగా, ఇతర రాష్ట్రాలు కలుపుతూ, పండుగల సమయంలో హైదరాబాద్విజయవాడ ప్రయాణాలు, దురాజుపల్లి జాతర, గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుంది, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది మృత్యువాత పడుతున్నారు అని ఎస్పి తెలిపినారు. ఈ మార్గంలో లోపాలను గుర్తించడం జరిగినదని అన్నారు. ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయి, ఎక్కడపడితే అక్కడ రోడ్డు మధ్యలో మార్గాలు తెరిచారు, గ్రామాల నుండి వచ్చే లింక్ రోడ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. సర్వీస్ రోడ్లు పూర్తి అవ్వలేదు, గ్రామాల వద్ద సూచిక బోర్డ్స్ పై అవగహన లోపం ఉన్నది, చాలా జంక్షన్ ల వద్ద ఫ్లై ఓవర్స్ అవసరం ఉన్నది, పాసెజ్ లు హైట్ కూడా తక్కువ ఉండడం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళడం లేదు, ఎన్ హెచ్ కు ఎక్కే వద్ద గ్రామీణ రోడ్లు సైరైన లెవల్ లేవు, అవసరమైన చోట సైన్ బోర్డ్ ఏర్పాటు తక్కువగా, సెంట్రల్ లైటింగ్ కూడా తక్కువగా ఉన్నది ఇలాంటి లోపాలు ఉన్నాయి అని వీటిని ఎన్ హెచ్ ఎ ఐ , జి ఎం ఆర్ అధికారులు సమన్వయంతో పని చేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరినారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, ఎన్ హెచ్ 65 టెక్నికల్ మేనేజర్ రాదేశ్యాం షైని, ఎన్ హెచ్ ఎఐ జనరల మేనేజర్ శ్రీకాంత్, జిఎం ఆర్ అధికారులు మాల్యాద్రి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.




# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండలం హుస్సేనగర్ గ్రామములోని పోలింగ్ కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ ఏఇఇ శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ పార్లమెంట్ ఎలక్షన్ అయ్యేంతవరకు ఈ ప్రత్యేక పరిశీలన ఉంటుందని, కేంద్రాలలో వసతులను, అ ఏరియా స్థలాలను పరిచలించడం జరుగుతుందని, అలాగే ఎలాంటి అవంచానియా ఘటనలు జరగకుండా చూడాలని, పోలింగ్ పరిసరాలని శుభ్రంగా ఉంచాలని మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని కారోబార్ కు, స్కూల్ హెడ్మాస్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ తో పాటు, కారోబార్ పండరి, హెడ్మాస్టర్ ప్రసన్న మేడం తదితరులు వున్నారు.

# సరిహద్దుల్లో నిరంతర తనిఖీలు చేపట్టాలి

■ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్ దే బర్మ

**సూర్యాపేట, విశాలభారతి:** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన పకడ్బందిగా చేపట్టాలని 14 భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు
సాయన్ దెబర్మ సూచించారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి, నకిరకల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎప్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వివి టి, జి ఎస్ టి సహాయ వ్యయ పరిశీలకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలో కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జి ఎస్ టి ,అలాగే ఎక్సైజ్ కేసులు ఎక్కువ గా నమోదు చేయాలని సూచించారు. సరిహద్దు చెక్ పోస్ట్ లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా ఉంచి ప్రతి వాహనం కూడ తనిఖీ చేపట్టాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్ కి రేట్ కార్డు ప్రకారం ఖర్చు వ్యయా ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని అలాగే ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేని యెడల ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాలో గల 213 పోలింగ్ కేంద్రాలలో 2,59,096 మంది ఓటర్లు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయని అన్నారు. అదే విధంగా సూర్యాపేట జిల్లా లోని తుంగతుర్తి నియోజకవర్గం లో గల ఆరు మండలాలో 31 సమస్యత్మాక ప్రాంతాలలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గం లో సర్వీస్ ఓటర్లు 139, ఎన్ ఆర్ ఐ ఓటర్లు 8,వికలాంగుల ఓటర్లు 3797 మంది ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బి ఎస్ లత, ట్రైనీ ఐ పి ఎస్ రాజేష్ మీనా, అదనపు ఎస్ పి నాగేశ్వరావు, ఎల్ డి ఎం బాపూజీ, ఎం సిసి నోడల్ ఆపిసర్ సతీష్ కుమార్, అసిస్టెంట్ ఎక్స్పెడిచర్ నోడల్ ఆపిసర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# మౌనిక స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**పాలకీడు, విశాలభారతి:** పాలకీడు కేంద్రం లోని ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు మంచి కోచింగ్ లతో కంపిటేటివ్ పరీక్షలలో మంచి ఫలితాలతో గురుకులాల్లో సిట్స్ సంపాదిస్తూ మౌనిక స్కూల్ మానేజ్మెంట్ కి మంచి పేరు తెస్తున్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు మంచి స్కిల్స్, కోచింగ్ ఇస్తూ వారి కష్టానికి ఫలితంగా విద్యార్థులు కూడా మంచి ర్యాంకులతో సిట్స్ సంపాదిస్తున్నారు. పాలకవీడు మండల కేంద్రంలో ప్రభంజనం మౌనిక స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వివిధ సంక్షేమ పాఠశాలలో ఐదవ తరగతి లో ప్రవేశ లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రవేశ పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 75% మంది ఉత్తీర్ణత సాధించారు . బి రిషిక, డి రిషిత, ఎం సరస్వతి, బి సిరివెన్నెల, ఏ వర్షిని, ఏ రితిక, జి సింధూర, సిహెచ్ మేఘన, జి జనని, డి వర్షిత్, ఏ గీతాంజలి, ఎం శ్రీమన్య, కే చరణ్, ఎన్ మన వర్ష, పి రిషిక, కే పవన్ కుమార్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఆదిమల్ల గోపి తెలిపారు . ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందనలు తెలుపుతూ వాళ్లకు చక్కని విద్యను బోధించిన ఉపాధ్యాయులను , సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, శైలజ, నారాయణమ్మ, శ్రీలత, శిరీష, శ్రీవిద్య, సౌజన్య, పుష్ప మరియు నాన్ టీచింగ్ సైదులు, కృష్ణ పాల్గొన్నారు

# పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

■ రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠ శాలలో పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు. భద్రాచలం పర్యటన తిరుగు ప్రయాణంలో భాగంగా శుక్రవారం కలేక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తో కలసి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు నేపద్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందని జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 536 పాఠశాలలో 59 పాఠశాలల్లో పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 337 పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు మంద రవి కుమార్, ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లు 50 మంది పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆటో డ్రైవర్లు ఉపాధి కూలిపోయి రోడ్డున పడ్డారని వారు అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, 40 సంవత్సరాల దాటినా ఆటో డ్రైవర్లకు, గౌరవ పెన్షన్, మహాలక్ష్మి పథకం వల్ల ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ఇదివరకు ప్రభుత్వం ప్రకటించినట్టుగా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ఆటో ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకు, ఫిట్నెస్ ఫ్రీ గా, చేయాలని, ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అన్నారు. పార్లమెంటులో పోటీ చేస్తున్న అభ్యర్థులు మాకు స్పష్టమైన హామీ రాసి ఇవ్వాలని లేని పక్షంలో ఆటో డ్రైవర్ల ఐక్యత పార్లమెంటు ఎలక్షన్లో మేము మా నిరసనతో చూపిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రామ్కుమార్, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.



# జనజాతర సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- **మానుకోటలో కాంగ్రెస్ గెలుపు ఖాయం**
- **బంచరాయితండ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్**

**కురవి, విశాలభారతి:** మానుకోట పార్లమెంటు స్థానంలో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ అన్నారు. శుక్రవారం మానుకోట జనజాతర సభకు కురవి మండలం బంచరాయితండ నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బంచరాయి తండ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ.. రాబోవు ఎంపీ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మానుకోటలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మరోమారు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల ఫలాలను గడపగడపకు చేరవేస్తుందని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ నేతృత్వంలో నియోజకవర్గంలో 70 వేల మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు లూనావత్ కృష్ణ, లూనావత్ శ్రీను, లూనావ సేట్యి, భానోత్ విజు, లూనావత్ వీరు, బాదావత్ రమేష్, గుగులోత్ గాంధీ, బానోత్ సంతు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో నలుగురు మాత్రమే బాగుపడ్డారు

- **జగిత్యాల మాజీ జెడ్పిటిసి శోభారాణి**

**బాల్కొండ,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు మారుతాయి అనుకుంటే కేవలం నలుగురి బతుకులు మాత్రమే మారాయని,అందుకే రాష్ట్ర ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని జగిత్యాల మాజీ జెడ్పిటిసి శోభారాణి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె భీమ్‌గల్ మండలంలోని మెండోరా, ముచ్కుర్, బడా భీంగల్ గ్రామాలలో ఉపాధి హామీ పని చేస్తున్న వారి దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకూడదని భావించి ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ కష్టాలు తెలిసి, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఎంత వ్యతిరేకత ఎదురైనా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది సోనియా గాంధీని అని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలికేట్ కుంట రమేష్,పల్లె శేఖర్,బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు,వడ్ల సురేష్,పిట్ల శీను,భోజ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నామినేషన్ దాఖలు చేసిన ఆర్ఎస్పి

**వనపర్తి విశాల భారతి::** నాగర్ కర్నూలు పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన నామినేషన్ రిటర్నింగ్ అధికారికి గురువారం సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో అత్యుత్తమమైన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ప్రవీణ్ కుమార్ మన అభ్యర్థి కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. శుక్రవారం నామినేషన్ రుసుము కూడా ఆయన అభిమానులు ఒక్కో రూపాయి చొప్పున అందించి మీ గెలుపులో మా భాగస్వామ్యం వుండాలని కోరుకున్నారంటే వారి సమర్థత మనకు అర్థం అవుతుంది అన్నారు.
మన ప్రాంత సమస్యలు పార్లమెంట్లో ప్రస్తావించి మన గొంతుక ప్రవీణ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్ అభిలాష్ రావు, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

# భువనగిరిలో బిజెపి గెలుపు ఖాయం

- **మాజీ ఎంపీ బూర**

**నకిరేకల్, విశాలభారతి:** భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని మాజీ ఎంపీ బోనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నిక మేనేజ్మెంట్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బూర నర్సయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి కోటపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని దేశంలో నరేంద్ర మోడీ భువనగిరిలో బిజెపి గెలుపును ప్రజలు నిర్ణయించాలని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పోలింగ్ బూత్ ల వారీగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి



పాపారావు, బీజేపీ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బండారు లింగస్వామి పార్లమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, లీగల్ డాక్యుమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు గుండాల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి సహాయం

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన గుండ్ల శ్రావణ్ కుమార్ కు కొంతకాలం క్రితం గుండెకు సంబంధించిన సర్జరీ జరిగింది. వారిది పేద కుటుంబం. ప్రతి నెల మందులకు ఇబ్బంది అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ని సంప్రదించారు. వేంటనే ఆయన నాలుగు నెలలకు సరిపోయే మెడికల్ మందులను ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోషం, కోరాడి రాజు,కోరాడి లింబాద్రి,బద్ది అవినాష్,ఓరగంటి నరేష్, బషీర్ రాజు,సాగర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా

- **మియాపూర్ లో రోజుకు 50 కేసులు**
- **23 ద్విచక్ర వాహనాలు,ఒక లారీ జప్తు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వాహనదారులపై మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు కొరడా చూపిస్తున్నారు.నిబంధనలకు లోబడి వాహనాలు నడపకపోవడం,లైసెన్సు,ఇతర డాక్యుమెంట్లు లేకుండా వాహనాలు నడపటం,నో పార్కింగ్లో వాహనాలు నిలపడం,మైనారిటీలకు వాహనాలు ఇవ్వడం,వంటి వాటిపై పోలీసులు జరిమానా విధించడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేస్తున్నారు. శుక్రవారం మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్,ఎస్సైలు నవీన్ కుమార్,సుభాష్, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు అందులో భాగంగా హెచ్డిఎఫ్సి బ్యాంకు యూ టర్న్ వద్ద రాంగ్ రూట్లో వస్తున్న 13 వాహనాలతో పాటు, దీప్తి శ్రీనగర్ యూటర్న్ వద్ద రాంగ్ రూట్లో వస్తున్న 10 మోటార్ సైకిల్ లను, అలాగే బాచుపల్లి సిగ్నల్ వద్ద రాంగ్ రూట్లో వస్తున్న లారీపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు ఈమేరకు మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్లో వాహనాలు నడపకూడదని, రోడ్డు ప్రమాదాలకు మీరు కారణం కాకూడదని వాహనదారులకు తెలిపారు. ఒక్కో వాహనదారుడుకి ఏడాదికి 12 పాయింట్లు ఉండగా,ఏడాదిలోపు కేటాయించిన పాయింట్లు అయిపోతే వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి జరిమానా తో పాటు కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష కూడా తప్పదు అంటున్నారు ట్రాఫిక్ పోలీసులు.

**జీవో 26 ప్రకారం గా నిబంధనలు..**

వాహనదారులు సురక్షితంగా సాధ్యమైనంత తొందరగా ఇంటికి చేరుకునేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2017 ఏప్రిల్ 24న జీవో 26 విడుదల వచ్చేసింది.ఈ జీవో ప్రకారంగా ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాలతో పాటు పాయింట్లు విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టింది.12 పాయింట్లు పూర్తి అయితే వారి లైసెన్స్ ఏడాది నుంచి మూడేళ్ల వరకు బ్లాక్ లిస్టులో పెడతారు.

**వాహనాల ఇన్సూరెన్స్ తప్పనిసరి..**

ఇప్పటివరకు నగరంలో హెల్మెట్ ధరించని వానదారులకు చలాన్లు విధిస్తున్నారు.అయితే ఇప్పుడు ఇన్సూరెన్స్ కూడా తప్పక చేయించారని పత్రాలు లేకపోతే అపరాధ రుసుము చెల్లించక తప్పదని తెలుపుతున్నారు. జీవో నెంబర్ 26 ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి వాహనదారుడు ఆర్సి, లైసెన్స్,ఇన్సూరెన్స్, పొల్యూషన్ చెకప్, డాక్యుమెంట్ కలిగి ఉండాలని సూచిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు.

**మియాపూర్ ప్రాంతంలో రోజుకు 50 పైగా కేసులు..**



నిత్యం రద్దీగా ఉండే మియాపూర్ ప్రాంతంలో రోజుకు 50 మంది వాహనదారులు కేసులు నమోదు అవుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.



# కొత్త విద్యుత్ స్తంభాలను బిగించి మరమ్మతులు చేశాం

**ధర్పల్లి, విశాల భారతి :** ధర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అకాల వర్షాలు ఈదురుగాలులకు చాలా చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయి నేలకొరిగాయి. ఈ సందర్భంగా లైన్ మెన్ రాజారెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాలకు, ఈదురు గాలులకు చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు పడిపోయి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విరిగిపోయిన పాత విద్యుత్ స్తంభాల చోటున కొత్త స్తంభాలను బిగించి త్వరగా మరమ్మత్తులు చేశామని లైన్ మెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, నందు, తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ శిక్షణలో దివ్యాంగులకు, మహిళలకు ఫీజు రాయితీ

**ధర్పల్లి, విశాల భారతి :** చైతన్య కంప్యూటర్స్ 9వ వార్షికోత్సవం సందర్భంగా చైతన్య కంప్యూటర్ యాజమాన్యం దివ్యాంగులకు 50%, విద్యార్థినీ విద్యార్థులకు,మహిళలకు 30%, పురుషులకు 25% రాయితీ ఇవ్వడం జరిగింది. ఈ వేసవి కాల శిక్షణలో ప్రత్యేకంగా పై రాయితీలు వర్తిస్తాయని చైతన్య కంప్యూటర్స్ ధర్పల్లి డైరెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ప్రతి శనివారం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందిస్తున్నామని.. ఈ సెలవుల్లో ప్రతి ఒక్కరు కంప్యూటర్ విద్య నేర్చుకొని మీ భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదగాలని చైతన్య కంప్యూటర్స్ యాజమాన్యం సునీల్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మిత్రులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



# కాంగ్రెస్ లోకి క్యూ కడుతున్న నాయకులు

**బాల్కొండ, విశాల భారతి:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భీమ్‌గల్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి షాక్ ఇస్తున్నారు. వారంతా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇటీవలే భీమ్‌గల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల రాజశ్రీ తో పాటు ఆమె భర్త బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భీమ్‌గల్ పట్టణంపైన మంచి పట్టు ఉన్న నాయకుడు లక్ష్మణ్.అలాంటి నాయకుడు కాంగ్రెస్లో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లే.ఈ చేరికలు ఇలాగే కొనసాగితే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భీమ్‌గల్ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం అవుతుంది. శుక్రవారం భీమ్‌గల్ మున్సిపల్ నుండి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో 1వ వార్డు నుండి 20 మంది, 2వార్డు నుండి మరో 20 మంది, 4వ వార్డ్ నుండి మరో 30 మంది, 5 వ వార్డు నుండి మరో 20 మంది, 8వ వార్డ్, 11వ వార్డ్ నుండి మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు,మల్లెల లక్ష్మణ్, సాయిబాబా,పల్లె శేఖర్,రత్నం,కొరాడి రాజు, కొరాడి లింబాద్రి,సేవాలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జహంగీర్ నామినేషన్ కి తరలిన నాయకులు

**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి యండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి



శ్రీను,మల్లం మహేష్, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి, నెలికంటి నర్సింహా, మెట్టు నర్సింహా, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాధనాన్ని దోచుకున్నారు

- **మున్సిపాలిటీ ఆదాయాని విచ్చలవిడిగా లూటీ చేశారు**

**వనపర్తి విశాల భారతి::** పుర ప్రజలు కష్టపడి మున్సిపాలిటీకి పన్నుల రూపంలో చెల్లించిన ప్రజాధనాన్ని గత కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్ దోచుకున్నారని , దోచుకున్న ప్రజాధనాన్ని వెలికి తీసేందుకు వెనుకాడనని మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ఘాటుగా హెచ్చరించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి పట్టణాన్ని రూపురేఖలు, కనివినిఎరుగని రీతిలో రోడ్డు సుందరీకరణ, పార్కులో ఏర్పాటు, ట్యాంక్ బండ్ నిర్వహణ , వంటి పట్టణ సుందరీకరణ పేరిట మున్సిపాలిటీ అభివృద్ధి అని చెప్పుకుంటూ వచ్చి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. పట్టణంలోని వార్డులలో అభివృద్ధి లేదని, డబల్ బెడ్ రూమ్ పంపిణీలో అర్హులైన వారిని డిప్పు సిస్టం ద్వారా తీసి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలి కానీ, వారి అవసరాలకు ఉపయోగపడే వారికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వడం నిజమైన అర్హుడికి ఇల్లు లేక దీనస్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. మున్సిపాలిటీలో జరిగిన ప్రతి అవినీతిపై విచారణ చేపిస్తూ దోచుకున్న వారి బండారం బయటపెడతానని అన్నారు. బిఆర్ఎస్ వాళ్ల మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎలక్షన్ కోడ్ పెట్టుకొని అభివృద్ధి పనులు చేయాలని చూపించడం హాస్యస్పదంగా ఉందని ఎద్దుల చేశారు. నాలుగు సంవత్సరాలలో జరిగిన పని, స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి సహాయ సహకారాలతో ఎనిమిది నెలల్లోనే రెట్టింపు పనులు చేసి వనపర్తి రూపురేఖలు మారుస్తామని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బాపనపల్లి వెంకటేష్, భాషా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

**కురవి, విశాలభారతి:** ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవి శివారులో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ.. గత ప్రభుత్వ బీ.ఆర్.ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, ఇండ్లు మంజూరీ చేయక తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల కమ్యూనిస్టులు ప్రభుత్వ భూములను గుర్తించి పేదలచే ఇండ్లను వేయించటం జరిగిందని, గత పది నెలల క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మతతత్వ, విభజన, విద్వేష రాజకీయాలను నడిపి కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా ప్రజల సొమ్మును దోచు పెట్టిన టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, తురక రమేష్, బూర్గుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ సీసాలతో తిరుగుతున్న కాంగ్రెసోళ్లు

- **బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**

**వనపర్తి విశాల భారతి::** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు పాలనందించండి అంటే వాళ్ల వాళ్ల మధ్యల వర్గ పోరుతో పెట్రోల్ సీసాలతో కల్లోలాలు సృష్టించడం దురదృష్టకరంగా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అన్నారు. చిమనగుంటపల్లి గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తిలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా.జి. చిన్నారెడ్డికి మధ్య వర్గ పోరుకు తెరలేపి వనపర్తి అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల నాయకులను చేర్చుకోవడం పైనే ధ్యాస పెట్టారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.జీ.చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్యేకు దీటుగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలను ప్రోత్సహించే క్రమంలోనే శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరస్పర దాడులు చేసుకున్న విషయం అందరికీ తెలిసినదేనని అన్నారు. తాజాగా గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి సమ్మతి లేకుండా బిఆర్ఎస్ నాయకులను పార్టీలో చేర్చుకునే విషయమై స్వయంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంట్లో ఆయన సమక్షంలోనే ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడని అదే జరిగి ఉంటే ఎమ్మెల్యేకు కూడా పెను ప్రమాదం సంభవించేదని కాంగ్రెస్ పార్టీ నాయకులే అనుకుంటున్నారని అన్నారు. ఇకనైనా వర్గ పోరుకు తెరదించి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో వనపర్తి ప్రజల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని పేర్కొన్నారు. ప్రచారంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, కిసాన్ మోర్చా నాయకులు, కదూరు చిన్నయ్య, యాదవ్ కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




## అమ్మ అనాధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి పట్టణంలోని అమ్మ అనాధ ఆశ్రమంలో పట్టణానికి చెందిన పొనగంటి శ్రీకాంత్ వారి కుమారుడు శ్రీయాన్ష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణి అందించారు. తదనంతరం అయన మాట్లాడుతూ అనాధ పిల్లలతో తన కుమారుని పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా అనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పిల్లలతో కాస్త సమయం గడపడం వలన పిల్లలలో ప్రేమనురాగాలు మెరుగు పడుతయాని సంతోషంగా వుంటారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ వేసిన ధర్మపురి అర్వింద్

**బాల్కొండ, విశాల భారతి:** నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ నామినేషన్ దాఖలు చేశారు. బాల్కొండ,ఆర్మూర్,నిజామాబాద్ రూరల్,జగిత్యాల,కోరుట్ల కు చెందిన పసుపు రైతులతో కలిసి నామినేషన్ వేశారు.నామినేషన్ రుసుముకు అవసరమైన నగదు ను పసుపు రైతులు చందాలు వేసుకుని సమకూర్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారతదేశాని పూర్తిగా ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా తీర్చిదిద్దడమే బిజెపి పార్టీ లక్ష్యమని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్లో అన్ని సర్వీసులను తీసుకొచ్చి తద్వారా ఎంప్లాయిమెంట్ వేల సంఖ్యలో పెంచుతామన్నారు. గల్ఫ్ వలసలు ఆపివేస్తామని తెలిపారు. గల్ఫ్ లో ఇబ్బందులకు గురైన వారిని తిరిగి క్షేమంగా ఇంటికి రప్పించేందుకు కృషి చేస్తామన్నారు.

## బిజెపిని ఓడించడం మన కర్తవ్యం

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**



**కురవి, విశాలభారతి:** పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రజలకు చేసింది ఏమీ లేదని పరిస్థితులను మరింత దిగజార్చిందని రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కురవి మండలం లోని సిపిఎం కార్యాలయంలో ఎస్.కె మాల్సుర్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను తను దారి మళ్ళించడానికి అయోధ్యలో రామ మందిరం పేరుతో మత రాజకీయాలు చేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలను తీసుకుని వచ్చి వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్ లో కట్టబెట్టే లని మోడీ ప్రభుత్వం చేసిందని తెలిపారు. రైతులపై కాల్పులు జరిపించిన చరిత్ర ప్రధాని మోడీకి ఉందని అన్నారు. ఇప్పటికి రాజ్యాంగ విలువలను మంటగల్పుతున్న బిజెపి ఈసారి గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని వారి ఆగడాల నిలువరించాలంటే ఎన్,డి,ఏ కూటమి ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. కరోనా కాలంలో వేలాదిమంది మరణానికి మోడీ ప్రభుత్వం కారణమే ధరలను పెంచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసిందని తెలిపారు. నిధులను తగ్గించి ఆ చట్టాన్ని నిర్వహించడం చేస్తున్నారని కూలీలకు వందరోజుల పని కలగా మారిందని విమర్శించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మాలేడి కోటయ్య, పార్టీ నాయకులు నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, జంగం ఉప్పాలయ్య, జక్కుల మల్లయ్య, కట్ల కృష్ణయ్య, పోతుగంటి మల్లయ్య, మాలోత్ కిషన్, గొల్లపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 22న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

**చిగురుమామిడి, విశాల భారతి:**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఈనెల 22న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కుల బాబు,గౌరవ అధ్యక్షులు జక్కుల రవిలు శుక్రవారం తెలిపారు. ఈనెల 20న గణపతి పూజ, 21న గణపతి పూజ, వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, 22న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, యంత్ర శిఖర ప్రతిష్ట,ఆలయ ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు.విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం ఉంటుందన్నారు. 23న మంగళవారం పెద్దమ్మతల్లికి పెద్ద ఎత్తున బోనాలను ప్రతి గడప నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు బాబు చెప్పారు.24న బుధవారం జాతర ఓడి బియ్యం పోసుకునుట, జాతరను పెద్ద ఎత్తున జరిపిస్తామని చెప్పారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ జక్కుల రవీందర్,కార్యదర్శి జక్కుల మల్లేశం, స్వామి,సమ్మయ్య, వెంకటయ్య,రాజయ్య,చంద్రమౌళి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

**నారాయణఖేడ్ విశాల భారతి** నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ సోదరులకు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో నగేష్ కుమార్ షేట్కర్, తాహిర్ అలీ, మోహిన్ ఖాన్, సుబుర్, హఫిగ్, గౌస్ చిస్తి పాల్గొన్నారు.

# చామల గెలుపే ప్రతి ఒక్కరి లక్ష్యం

- క్యాడర్ లేని బిజెపి గూర్చి మాటలనవసరం
- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేముల



**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి క్యాడర్ లేదు, బిఆర్ఎస్ కి లీడర్లు లేరని ఎద్దేవా చేశారు. క్యాడర్ లేని బిజెపి పార్టీ గూర్చి మాట్లాడుకోవడం అనవసరమని, బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి నరుడు నారాయణుడు అన్నట్లు ఉంది.బిజెపి ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రాలలో ఉన్న నదులపై అజమాయిషీ చేస్తూ రైతులను అరిగోసలు పెడుతుందని అన్నారు. దేవుని పేరుతో రాజకీయం చేసే దుస్థితి బిజెపికి వచ్చిందని విమర్శించారు. ఓటు బ్యాంక్ ఉండి పార్టీ కోసం కష్టపడే వ్యక్తులని తీసుకోవాలి కానీ జనాభా లెక్కలకోసం పార్టీలోకి వచ్చేవారు అవసరం లేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు ముడిపడి ఉన్నాయని అందుకే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ గెలిపించుకుంటే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పలు గ్రామాలకు ఇంచార్జులని నియమించారు. ఇంచార్జులు గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నకిరేకల్ నియోజక వర్గ ఎన్నికల ఇంఛార్జి వెంకట రమణారెడ్డి,మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన డొక్కా ప్రియ రంజని అనే యువతి అదృశ్యమైనట్టు ఆమె తండ్రి డొక్కా రాములు ధర్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ధర్పల్లి ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం రోజులాగే రాత్రి ఇంట్లో నిద్ర పోయిన తన కూతురు ఉదయం లేచి చూసేసరికి కనిపించకుండా పోయిందని, ఆమె కోసం తమ బంధువుల ఇళ్ళల్లో, చుట్టుపక్కల వెతికినప్పటికి ఆచూకీ లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇచ్చారని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



## యూత్ కాంగ్రెస్ నాయకులతో రాకేష్ షెట్కర్ సమావేశం

**నారాయణఖేడ్ విశాల భారతి** జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ నామినేషన్ ఈ నెల 24 న, 20వ తేదీన జరిగే రేవంత్ రెడ్డి బహిరంగ సభ గురించి శంకరంపేట యుత్ కాంగ్రెస్ నాయకులతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ షెట్కర్ పాల్గొని చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువనేత సాగర్ షెట్కర్, పిసిసి సభ్యులు శంకరయ్య స్వామి, జైహింద్ రెడ్డి, రాజా గౌడ్, మధు పాల్గొన్నారు.

## ఎన్నాళ్ళు ఈ హత్యా రాజకీయాలు

- ఇకనైనా ఆదివాసీ నాయకులు కళ్ళు తెరవాలి
- అగ్రవర్ణ పార్టీల జెండాలు వదిలేయాలి
- మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి



**భద్రాచలం, విశాలభారతి:** ఎటపాక మండలం కన్నాయిగూడెంలో ఆదివాసి నాయకుడు వర్షా బాలకృష్ణను అతికిరాతకంగా దారుణం గా హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని ఆ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ గత కొంతకాలంగా అగ్రవర్ణాల దోపిడి పైన రాజకీయ పెత్తనం పైన ప్రశ్నిస్తున్న వర్షా బాలకృష్ణను టార్గెట్ చేసి పథకం ప్రకారం ఆదివాసి నాయకున్ని అగ్రవర్ణాల దోపిడి మూకలు రాత్రి సమయంలో పథకం ప్రకారం బండతో తలమీద వేసి చంపారని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసీలు తమ చట్టాలను అగ్రవర్ణాలు చేతుల్లోకి తీసుకోవటం సహించని ఆదివాసీ నేతలు తిరుగుబాటు చేస్తుంటే తమ చెప్పు చేతుల్లో ఉన్న ఆదివాసీలు తిరుగుబాటును సహించ లేక రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేక దురుద్దేశంతో కుట్రలు బన్నీ ఆదివాసులతో మంచి గ ఉంటూ బాబాయ్ పిన్ని అక్క తమ్ముడు బావ బామ్మర్ది అంటూ వరుసలు కలుపుకొని నమ్మించి ఆదివాసి సంస్కృతిని సంప్రదాయాలను చట్టాలను నట్టేట ముంచుతున్నారని అగ్రవర్ణాల తీరును ఎండ కడుతున్న బాలకృష్ణ ను నమ్మించి హతమార్చారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఏ నిర్ణయమైనా అక్కడి నుంచి రావాల్సిందేనా..?

- క్యాడర్ ని పట్టించుకోని ఆ ప్రజాప్రతినిధి
- ఆ ఎమ్మెల్యేకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందా..?

**మణుగూరు, విశాల భారతి :** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పార్టీ చేసిన పదేళ్ళ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకాలతో 2024లో అధికారం చేజిక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో మొదటగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పింది. తర్వాత ఒక్కొక్కటిగా ఆరు గ్యారంటీలను ప్రవేశపెడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దూసుకెళ్తోంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ఎన్నికలకు ముందు నాటి సీఎం కేసీఆర్ కు చేసిన సవాల్ పూర్తిస్థాయిలో నెగ్గింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఏ ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు తాకనివ్వను అని పొంగులేటి చేసిన శపథం నెరవేరింది. తాజాగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయింది. కానీ పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై, గెలిచిన ఎమ్మెల్యే పై తీవ్ర వ్యతిరేకతతో నియోజకవర్గ ప్రజలు గుస్సుమంటున్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్న ఆ ప్రజా ప్రతినిధి ఇదేనా మీ అభివృద్ధి అని ప్రజలు bప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఏ నిర్ణయాధికారం ఆయన చేతిలో లేదని ప్రతి నిర్ణయం ఖమ్మం నుంచి రావాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా మొత్తం ఒక్కరి పెత్తనంతోనే నడుస్తుందని సొంత పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. ఇలా ఎమ్మెల్యేకి కాంగ్రెస్ పార్టీ కేడర్, ఎస్సీ, ఎస్టీ ,బీసీల సంఘాలు పూర్తిగా దూరమవుతున్నారని , ఈ ప్రజా ప్రతినిధిని బైకాట్ చేసి సమావేశాలకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.



## నామినేషన్ దాఖలు చేసిన బాజిరెడ్డి



**బాల్కొండ,విశాలభారతి:** కమలం పువ్వు చెవిలో, కాంగ్రెస్ చెయ్యి నెత్తిన పెట్టి ప్రజలను నిండాముంచాలని చూస్తున్నారని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు.నిజామాబాద్ జిల్లా పాత కలెక్టరేట్ లో నిర్వహించిన భారీ బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ బిజెపి,కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.బిజెపి అభ్యర్థి ఇంతకుముందు జిల్లాకు ఎంపీగా ఉన్నారు.ప్రజలకు హామీ ఇచ్చాడు పసుపు బోర్డు తెస్తానని, ఇప్పటికి నెరవేర్చలేదని అన్నారు. ప్రొద్దున లేస్తే పాకిస్తాన్, ఇండియా, హిందూ, ముస్లిం, రోహిన్యా, బంగ్లాదేశ్, వాక్యానించడమే తప్ప ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. రామ నామం పేరు చెప్పుకొని రాజకీయం చేయడం తప్ప ప్రజలకు మేలు చేసింది లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం ధనవంతులకు ఇంకా ధనవంతుల్నిగా మారుస్తుంది, పేదవాడు పేదవాడిగానే మిగులుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉద్యోగస్తుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నుకొని జిల్లాకు ఉద్యోగస్తులకు చేసింది ఏమీ అని ప్రశ్నించారు.జిల్లాలో ఏ ఒక్క నాడైనా మన గ్రామాలకు మంచి చెడుకు వచ్చాడా ఐదేళ్లు ఎమ్మెల్సీగా ఉండి చేయలేదు ఇప్పుడు ఎంపీగా ఏం చేస్తాడో చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పూటకు ఒక మాట మాట్లాడుతున్నారని చెప్పారు. ఈసారి ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే నిజామాబాద్ రూపురేఖల్ని మార్చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రిలు గంగుల కమలాకర్,శ్రీనివాస్ గౌడ్, మహముద్, వేముల ప్రశాంత్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కారు పార్టీ నుండి కాంగ్రెస్ లోకి సత్తూరి

- పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ , ఎమ్మెల్యే సమక్షంలో చేరిక



**రాయపర్తి,విశాలభారతి:** మండల బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు,సోషల్ మీడియా ఇంచార్జ్ సత్తూరి నాగరాజు బిఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,నియోజకవర్గ శాసన సభ సభ్యురాలు ఝాన్సీ యశస్వినీ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా గల్లంతు కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త లేకుండా అందరూ కలిసి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికులలా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సత్తూరి నాగరాజు మాట్లాడుతూ యువతను ఆకర్షించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన ఉంది. పాలకుర్తి నియోజక వర్గంలో యువతను ఆకర్షించేలా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ని ఏర్పాటు చేయడం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచేలా కార్యాచరణ ఉండడం వలన ఆకర్షితుడనయ్యి పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ , రాయపర్తి మండల అధ్యక్షులు, రవీందర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మండల నాయకులు నర్సన్న, శేఖర్, మద్దెల. వెంకటేష్, ఉప సర్పంచ్ గంగ లక్ష్మి, యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ, వడ్డెపెల్లి. సోమేశ్వర్, మాజీ సర్పంచ్ లాక్య నాయక్, గ్రామపార్టీ అధ్యక్షులు జితేందర్, ఎల్లారెడ్డి, మండల ముఖ్యనాయకులు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి



**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచార సందర్భంగా సిపిఎం పార్టీపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కెనరాయి విజయం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు.ఈ దేశంలో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటానికి ఇండియా కూటమి ఏర్పడిందని అందులో ఉన్న భాగస్వామ్య పక్షాలపై ఏ రకంగా మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డికి అర్థం కావడం లేదని ఆయన అన్నారు. తెలంగాణలో అధికారులకు రావడంతో అహంకారం ఎక్కువైందని అహంకారంతోనే కెసిఆర్ ఓడిపోయాడని గుర్తు తెచ్చుకోవాలని ఆయన కోరారు. విజయ్ ను బంగారం స్మగ్లేరని విమర్శించడం అదేవిధంగా బిజెపి పార్టీ ఆయన ప్రశ్నించడం దివాలా కోరుతనానికి నిదర్శనమని ఆయన అన్నారు.



# సిద్ధాంతాలు, విలువలు పాటించి సినిమాలు తీస్తాను

నేషనల్అవార్డ్ విన్నర్ దర్శకుడు శేఖర్ కమ్ముల 2007 లో వచ్చిన సినిమా హ్యాపీడేస్. ఈ సినిమా అప్పట్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందింది. అంతా కొత్తవారితో తీసిన ఆ సినిమాను మరలా ఏప్రిల్ 19 న రి రిలీజ్ చేస్తున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల 2000లో డాలర్ డ్రీమ్స్ చిత్రంతో దర్శకుడు గా వెలుగులోకి వచ్చారు. ఆ తరవాత హ్యాపీ డేస్ నుంచి లవ్ స్టోరీ వరకు పలు సినిమాలు చేశారు. ఆయన సినిమా అంటే ఓ బ్రాండ్. మంచి విలువలతో సినిమాలు చేస్తున్న ఆయన దర్శకుడిగా 24 ఏళ్ళు పూర్తి చేసుకుని 25 ఏట ప్రవేశించిన సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల పలు విషయాలను మీడియాతో సంభాషించారు. ఇన్నేళ్ళు అయినా మళ్ళీ మళ్ళీ కాలేజీకి రావాలి. మళ్లీ మళ్ళీ సినిమా చూడాలి అనిపించేలా ఆ సినిమా వుంటుంది. సంగీతం కూడా అంత బాగుంటుంది. ఏదైనా ఔట్ డేట్ అవుతుందేమోనని నేను మొన్ననే మరలా చూశాను. కానీ చాలా ఫ్రెష్ గా వుంది. రీరిలీజ్ కూడా యూత్ కు ఓ పండుగలా వుంటుందనిపించింది. టైసన్ పాత్ర చాలా మేజిక్ గా వుంటుంది. హ్యాపీడేస్ సినిమా చేస్తున్నప్పుడు నా గ్రాడ్యుయేషన్ పూర్తయి పదేళ్ళు అయింది. కానీ ఇప్పటికీ చూసినా కరెక్టే అనిపించేలా వుంది. స్టూడెంట్ బ్యాక్ గ్రౌండ్ అప్పటి పరిస్థితులరీత్యా కుదిరాయి. అయితే నేడు టెక్నాలజీ మారింది. సెల్ ఫోన్స్ ప్రతి స్టూడెంట్ చేతిలో వున్నాయి. కోవిడ్, గ్లోబలైజేషన్ వంటి పరిస్థితుల తర్వాత ఆలోచన విధానం తప్పకుండా మారుతుంది. టెక్నాలజీపరంగా ఇప్పుడు స్టూడెంట్స్ ఎవరి లోకంలో వారు వున్నారు. సినిమా చేసి సక్సెస్ అవ్వాలనుకోవడం, నిలబడడం చూస్తే చాలా గర్వంగా వుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నా విలువలకు తగినట్లు సినిమా తీయడం గొప్పగా అనిపిస్తుంది. నేను ఏ సినిమా చేసినా విలువలు, సిద్ధాంతాలు, చెడు చెప్పకూడదు అనే ఫార్మెట్ లో పోతాను. నెగిటివ్ సంఘటనలు చాలా బెటర్ గా చూపించవచ్చు అనిపిస్తుంది. నేను పేరు, డబ్బు కోసం సినిమా రంగానికి రాలేదు. అలా అని సినిమాలూ తీయలేదు. అదే నాకు గర్వంగా వుంది. ఇప్పుడు సినిమా రంగంలో పోకడ చాలా హార్ష్ గా వుంది. నేను సినిమా చేసే పద్దతి, నా సినిమాలే మాట్లాడతాయి. కాపీ కొట్టే కథలు నేను చేయను. కంటెంట్ పరంగా బాగా చెప్పాలనుకుంటాను. చెప్పేది సూటిగా వుంటుంది. మనసులో ఆలోచన రావడం అది కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది. అలా కాకుండా తొందరగా చేయాలనుకోను. అలా చేస్తే గడిబిడి అయిపోతాం. నేను ఏ సినిమా చేసినా ఈ కథ అవసరమా? అని ఆలోచించి చేస్తాను. మేకింగ్ పరంగాచాలా ఫాస్ట్ గా వుంటాను.



# 'మనమే' టీజర్

ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్‌మార్క్ 35వ చిత్రం 'మనమే'. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ అద్భుతంగా నిర్మిస్తున్నారు. సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్, ప్రతి ప్రమోషనల్ మెటిరియల్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రోజు, మేకర్స్ ఈ చిత్రం టీజర్‌తో ముందుకు వచ్చారు, ఇది 'మనమే' మెస్మరైజ్ చేసే ప్రపంచంలోకి ఒక స్నీక్ పీక్. ఇది పరస్పరం భిన్నమైన మనస్తత్వం ఉన్న ఇద్దరు వ్యక్తులు, వారి జర్నీలో ఊహించని అతిథి కథ. శర్వానంద్ హీరో పాత్రలో అమాయకంగా కనిపిస్తున్నారు కానీ కనిపిస్తున్నంత ఇన్నోసెంట్ కాదు. అతను జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి ఇష్టపడే ప్లేబాయ్. కృతి శెట్టి బాధ్యతాయుత అమ్మాయిగా కనిపించింది. పిల్లాడి పాత్రలో విక్రమ్ ఆదిత్య ఎంట్రీతో వారి జీవితాలు తలకిందులౌతాయి. పిల్లాడి రాక వారిని గందరగోళానికి గురిచేస్తుంది. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య న్యూ ఏజ్ కథతో వచ్చి హ్యూమరస్ గా ప్రజెంట్ చేశారు. మూడు పాత్రల మధ్య రిలేషన్ ని బయట పెట్టకుండా టీజర్‌ను స్మార్ట్ గా కట్ చేశాడు. త్వరలో విడుదల కానున్న థియేట్రికల్ ట్రైలర్ కోసం ఆసక్తిగా ఎదురుచూసేలా చేశాడు. మూడు పాత్రలు అందంగా వ్రాయబడ్డాయి. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, ఒక పిల్లవాడి యొక్క సాధారణ మనస్తత్వాలను అద్భుతంగా చూపించారు. శర్వానంద్ ఉబెర్ కూల్‌గా కనిపించాడు. తన పాత్రలో ఆదరగొట్టారు. కృతి శెట్టి అందంగా ఉంది. తన పాత్రలో ఒదిగిపోయింది. కిడ్ విక్రమ్ ఆదిత్య అందరినీ ఆకట్టుకున్నాడు. విష్ణు శర్మ, జ్ఞాన శేఖర్ VS కెమెరా పనితనం ప్రత్యేకంగా నిలుస్తుంది, విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. హేషమ్ అబ్దుల్ వహాబ్ తన అద్భుతమైన స్కోర్‌తో ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ డిజైన్ టాప్‌క్లాస్‌గా ఉంది, అన్నింటిలో రిచ్‌నెస్ ఉంది. టీజర్ మనలోని ఆసక్తిని మరింత పెంచింది.

# నాల్ -2కి బెస్ట్ ఫిలింక్రిటిక్ అవార్డు





మరాఠీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలో ఒక సినిమాకు సీక్వెల్ చేయడం చాలా పెద్ద విషయమనే చెప్పాలి. కొన్నిసార్లు మరాఠీలో వచ్చే ఈ సీక్వెల్స్ ప్రేక్షకులను తప్పుదోవ పట్టించడమే ఇందుకు కారణం. జంగా ప్రజల ముందుకు రావాల్సిన సీక్వెల్స్ చాలా తక్కువ మరియు వాటిలో ఒకటి ఇటీవల విడుదలైన చిత్రం 'నాల్ 2'. ఈ చిత్రం పాత పార్ట్‌కు ఉన్న పాపులారిటీ మరియు విజయాన్ని పునరావృతం చేయడమే కాదు. నిజానికి ఇందులోని రెండో భాగం నుంచి నేటి కాలంలో ప్రజల ముందుకు రావాల్సిన అవసరం ఉన్న చాలా సింపుల్‌గా, సింపుల్‌గా, అంతే హత్తుకునే కథాంశాన్ని అందించారు. ఈ రోజుల్లో, OTT మరియు సాధారణంగా చిత్రాల నుండి వచ్చే హింస, అశ్లీలత మరియు దుర్వినియోగం యొక్క అన్ని హంగామాల లో మీ హృదయాన్ని హత్తుకునే 'నాల్ 2' వంటి చిత్రం చాలా అవసరం. 2018లో, సుధాకర్ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహించి, యక్కంటి మరియు నాగరాజు మంజులే కలిసి రచించిన మరాఠీ సినిమా మొదటి భాగం, చైతు దత్తత తీసుకున్నట్లు తెలియడంతో అతని స్పందనను విశ్లేషించారు. తనకు జన్మనిచ్చిన తల్లి పార్వతి (దీప్తి దేవి)ని కలవాలనే కోరిక చైతు తన పెంపుడు తల్లి సుమన్ (దేవికా దఫ్తర్దార్)తో అతని సమీకరణకు భంగం కలిగిస్తుంది. సీక్వెల్‌లో చైతూగా శ్రీనివాస్ పోకాలే తిరిగి వస్తున్నాడు. అతని పాటల స్వరంలో యుక్తవయస్సు యొక్క సూచన ఉంది. కానీ ప్రీటీన్ తన అద్భుతమైన అనుభూతిని కలిగి ఉన్నాడు, ఇది చిమీకి టోకుగా బదిలీ చేయబడుతుంది. ఒక మామ క్యాజువల్‌గా మరియు నిర్మొహమాటంగా చైతూని గత సినిమాలో కుటుంబరహస్యాన్ని తెలియజేసినట్లయితే, అదే మామ అంతే క్యాజువల్‌గా మరియు నిర్మొహమాటంగా అతనికి చైతు పుట్టిన తండ్రిని ఎత్తి చూపాడు. అజినాథ్ (జితేంద్ర జోషి) పార్వతిని వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు: మణి (భార్గవ్ జగ్తాప్), ఎదుగుదల లోపము ఉన్నవాడు మరియు చిమి.చైతూ యొక్క కొత్త వ్యామోహం చిమితో బంధాన్ని ఏర్పరుస్తుంది, ఆమె మణికి స్థిరంగా విధేయంగా ఉండటంతో సంక్లిష్టంగా ఉంది. చైతు యొక్క మిషన్ తన తండ్రి శంకర్ (నాగరాజు మంజులే) కుటుంబంలో ఏర్పడుతున్న వారసత్వంపై గొడవ మరియు అజినాథ్ పోటీ చేసే రాబోయే పంచాయితీ ఎన్నికల మధ్య సాగుతుంది. నాల్ 2కి రచన మరియు దర్శకత్వం వహించడమే కాకుండా , యక్కంటి అందంగా కనిపించే చిత్రానికి లెన్స్ ఇచ్చారు. మంజులే రాసిన ఈ సంభాషణ, మహారాష్ట్రలోని ఈ గ్రామీణ ప్రాంతంలో మాట్లాడే మరాఠీలోని లిరికల్ క్వాలిటీని క్యాప్చర్ చేస్తుంది. (ఈ చిత్రం ఆంగ్ల ఉపశీర్షికలతో విడుదల చేయబడింది.) సీక్వెల్ దాని మునుపటి కంటే మరింత వదులుగా నిర్మాణాత్మకంగా మరియు విస్తరించి ఉంది. చిమి దృష్టి కోసం చైతూ మరియు మణి మధ్య ఒక రకమైన పోటీ ఏర్పడితే, అజినాథ్ చైతూలో ఆరోగ్యవంతమైన కొడుకును చూస్తాడు, అతను అతన్ని వదులుకోనవసరం లేదు. నాల్ 2 (2023)లో శ్రీనివాస్ పోకలే మరియు జితేంద్ర జోషి. సౌజన్యం Aatpat/Zee స్టూడియోస్. సీక్వెల్‌లో పరిష్కరించబడిన ఇతివృత్తాలలో దాని ఉనికిని సమర్థించుకోవడానికి కొన్నిసార్లు చాలా కష్టపడుతుంది, హాని కలిగించే పిల్లల చికిత్స మరియు మహిళల ఆస్తి హక్కులు. వసతి యొక్క స్ఫూర్తి, అలాగే నాల్ 2ని నడిపించే సాంప్రదాయ న్యూక్లియర్ ఫ్యామిలీ యూనిట్ యొక్క ప్రగతిశీల వర్ణన, ముఖ్యంగా చైతు దత్తత విషయంలో మెలోడ్రామాను స్వాగతించే లోపానికి దారితీసింది. కానీ పరిస్థితికి రెండు సెట్ల తల్లిదండ్రుల ప్రతిచర్య తక్కువగా అన్వేషించబడింది. చైతు, చిమి మరియు మణి మధ్య సంబంధానికి సంబంధించిన ఎపిసోడిక్ క్వాలిటీ ఫలితంగా బలమైన సన్నివేశాలు ఎల్లప్పుడూ సంతృప్తికరంగా ఉండవు. మాంటేజ్‌ల యొక్క అంతులేని ప్రవాహం తర్వాత, 130 నిమిషాల చలనచిత్రం దాని పొడిగించిన క్లైమాక్స్‌లో ఫోకస్‌లోకి వస్తుంది. నాల్‌లోని మూవింగ్ క్లోజింగ్ సీన్‌లకు అవసరమైన టిష్యూస్ బాక్స్ నాల్ 2 చివరి నిమిషాల్లో మరోసారి అవసరం . యువ తారాగణంపై ఎక్కువ శ్రద్ధ ఉన్నప్పటికీ, పెద్దలు మనోహరంగా ఉన్నారు: ప్రకాశవంతమైన దేవికా దఫ్తార్దార్, లాకోనిక్ తండ్రిగా నాగరాజ్ మంజులే, సంబంధిత తల్లిదండ్రులుగా అజినాథ్ మరియు మణికి అవగాహన ఉన్న తల్లిగా దీప్తి దేవి. బాల నటీనటులు కూడా అపురూపంగా పరిణతి చెందిన నటనను ప్రదర్శించారు. శ్రీనివాస్ పోకలే మరియు భార్గవ్ జగ్తాప్ స్వీయస్పృహలో బలవంతపు లోపాన్ని కలిగి ఉన్నారు, ఇది వారి వ్యక్తిగత మరియు భాగస్వామ్య క్షణాలకు విశ్వసనీయతను ఇస్తుంది. త్రీషా థోసర్ చాలా ఆనందదాయకంగా ఉంది, ఆమె అప్పుడప్పుడు అతిగా చెప్పబడిన ముందస్తు మన్ననలు పొందింది.

# మే3న 'బాక్' థియేట్రికల్ రిలీజ్

అత్యంత విజయవంతమైన హారర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి నాల్గవ చిత్రం అరణ్మనై 4 తెలుగులో 'బాక్' పేరుతో వస్తోంది. సుందర్ సి దర్శకత్వంతో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, రాశి ఖన్నా హీరోయిన్స్. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న విడుదల చేయడానికి తొలుత సన్నాహాలు చేశారు మేకర్స్. అయితే ఎండల తీవ్రత అధికంగా వుండటం వలన విడుదల తేదిని వాయిదా వేస్తూ కొత్త తేదిని తెలియజేశారు. మే 3న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు మేకర్స్. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'పంచుకో' పాట అద్భుతమైన రెస్పాన్స్ తో చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. త్వరలోనే ట్రైలర్ ని విడుదల చేసి తెలుగు ప్రమోషన్స్ ని దూకుడుగా చేయబోతున్నారు మేకర్స్. అవ్నీ సినిమాక్స్ P Ltd పతాకంపై ఖుష్బు సుందర్, ACS అరుణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ LLP తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. డైరెక్టర్.





# ఫియర్‌లెస్ ఆండ్రియా కిల్లింగ్ ఫోజ్

సూటులోన దాగెను అందం చందం. మతిచెడే రూపలావణ్యానికి తగ్గట్టే బోల్డ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టడం పాపులర్ గాయని ఆండ్రియా స్టైల్. పాత ప్రేమాయణాలకు టాటా చెప్పేసిన ఈ బ్యూటీ ఇప్పుడు కొత్తగా ఫ్యాషన్ అండ్ సెన్స్ తో ప్రేమలో పడినట్టే కనిపిస్తోంది. తాజాగా సూటులోన స్పెషల్ డిజైనర్ ఆభరణాలతో మతులు చెడగొడుతోంది. భారీ తనం నిండిన స్పెషల్ డిజైనర్ ఆభరణాలు.. నాచు రంగు బ్లేజర్.. దానికి తగ్గట్టే డార్క్ గ్రీన్ బ్యాక్ గ్రౌండ్ లో అద్భుతమైన ఫోటోషూట్ ఇది. ఆండ్రియా ఫియర్ లెస్ స్ట్రైకింగ్ ఫోజ్ ఆకట్టుకుంటోంది. దివాళి దీపాన్ని ఊరించే అందాన్ని! అంటూ దడ సినిమాలో పాట పాడిన ఆండ్రియా హస్కీ వాయిస్ తో చాలా మంది కుర్రాళ్లు ప్రేమలో పడినా, యుగానికి ఒక్కడు చిత్రంలో కార్తీ సరసన వేడిగా నటించినా కానీ ఆండ్రియాలో ప్రత్యేకతకు ఇప్పటికీ ఫ్యాన్సున్నారు. ఇలా వైవిధ్యమైన కాన్సెప్ట్ ఉన్న ఫోటోషూట్లతో తిరిగి అగ్గి రాజేస్తోంది. వయసుతో పాటు ఫామ్ కోల్పోయిందని భావించిన వారికి ఆండ్రియా తనదైన శైలిలో సమాధానమిస్తోంది. ఆండ్రియా ఇటీవల పూర్తిగా కెరీర్ పైనే శ్రద్ధ పెట్టింది. ఇంతకుముందు మాస్టర్ చిత్రంలో ఆండ్రియా కీలక పాత్రలో కనిపించింది. ఇటీవల నాలుగైదు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ సెట్స్ లో ఉన్నాయి. కమలా కన్నన్ దర్శకత్వంలో 'వట్టామ్'.. మిస్కిన్ దర్శకత్వంలో 'పిసాసు-2' లో నటించింది. కా -మాలిగై- నో ఎంట్రీ సహా మరో రెండు చిత్రాల్లోను ఆండ్రియా నటించింది. బాబి ఆంటోని, దినేష్ సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న సినిమాల్లో ను నటిస్తోంది.



# మిల్కీ బ్యూటీ క్లీవేజ్ షో

హీరోయిన్ తమన్నాని ఫ్యాన్స్ మిల్కీ బ్యూటీ అంటూ అభిమానంతో పిలుచుకుంటారు. తమన్నా మాదిరిగా మిల్కీ స్కిన్ టోన్ తో ఆకట్టుకునే విధంగా ఉన్న మెహ్రీన్ కి కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అనే పేరును కొందరు పెట్టారు. తమన్నా మాదిరిగా మెహ్రీన్ కెరీర్ లో ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేక పోయింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఇంకా ఆఫర్ల కోసం, హిట్ కోసం ఎదురు చూస్తూనే ఉన్న మెహ్రీన్ సోషల్ మీడియాలో మాత్రం స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తూ అదుర్స్ అనిపించుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి మెహ్రీన్ చూపు తిప్పుకోనివ్వని విధంగా షో చేసింది. విభిన్నమైన డిజైనర్ డ్రెస్ లో క్లీవేజ్ షో చేస్తూ థైస్ అందాన్ని చూపించిన ముద్దుగుమ్మ మెహ్రీన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందగత్తెకు ఎందుకు టాలీవుడ్ లో కానీ ఇతర భాషల్లో కానీ ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోకు నేను కూడా ఈ ఫోటోను చూస్తూ ఉండి పోతున్నాను. స్క్రోలింగ్ చేయకుండా అలాగే చూస్తున్నాను అన్నట్లుగా మెహ్రీన్ ఈ ఫోటోకు కామెంట్ పెట్టింది. సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మెహ్రీన్ ఈ ఫోటోలతో ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనిపిస్తుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.